
WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, జనవరి 4, 2025 | సంపుటి - 21 | సంచిక 108 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఫార్ములా ఈ కార్ కేసులో
## మళ్లీ పిలుపు
- 8,9 తేదీల్లో రావాలని అధికారులకు ఆదేశం
- 7న హాజరు కావాలని కేటీఆర్‌కు ఈడీ సమన్లు



**హైదరాబాద్, నినాదం:**
ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ నిమిత్తం అధికారులకు మళ్లీ పిలుపునిచ్చింది. ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌లకు రావాల్సిందిగా పిలిచింది. అయితే తమకు కొంత సమయం కావాలని, రెండు, మూడు వారాలపాటు సమయం కావాలని అధికారులు కోరారు. 2

# టార్గెట్ 2050
## గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కాగా మంచినీటి వ్యవస్థ
## 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- జలమండలి బోర్డు సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం



రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు.

**హైదరాబాద్,జనవరి3(నినాదం):**
ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్‌స్టలెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,
▸▸తరువాయి 2లో



గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా
# తెలంగాణ
- 2వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో..

**సంగారెడ్డి,జనవరి 3(నినాదం):**
కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా–ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

## ఆర్ఆర్ఆర్‌పై సిఎం సమీక్ష



**హైదరాబాద్, నినాదం:**
సచివాలయంలో రీజనల్ రింగ్ రోడ్డు, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి
### స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం సీట్లివ్వాలి
### మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి
### పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత

**హైదరాబాద్, నినాదం:**
కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.
▸▸తరువాయి 2లో

మరోమారు లండన్ పర్యటనకు
## జగన్
అనుమతి కోసం సిబిఐ కోర్టులో పిటిషన్



5

**హైదరాబాద్, నినాదం:**
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. మరో సారి విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమవుతోన్నారు. ఈ నేపథ్యంలో తన విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ.. శుక్రవారం ఆయన సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల.. అంటే జనవరి 11వ తేదీ నుంచి15వ తేదీ వరకు తన విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఆ పిటిషన్‌లో మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## పాతబస్తీలో మెట్రో పనులు షురూ
### 7న బాధితులకు పరిహారం పంపిణీ



2

**హైదరాబాద్, జనవరి 3 (నినాదం):**
పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి అవసరమైన క్షేత్రస్థాయి పనులను హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్), రెవెన్యూ అధికారులు వేగంగా పూర్తి చేస్తున్నారు. ప్రధానంగా మెట్రో ఏర్పాటు కోసం ఆస్తులు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించే కార్యక్రమాన్ని చివరి దశకు తీసుకొచ్చారు. సమ్మతి లేఖలు ఇచ్చిన వారికి ఈ నెల 7న హైదరాబాద్ కలెక్టరేట్‌లో పరిహారం చెక్కులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో దశ విస్తరణలో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పనులను రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తోంది. రూ.2,741 కోట్లతో ఈ కారిడార్‌ను పూర్తి చేసేందుకు సిద్ధమైంది.

## అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు



2లో..

- పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు
- బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు
- కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా

**హైదరాబాద్, (నినాదం):**
అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని...పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన, కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.



## కల్వకుంట్ల ఫ్యామిలీ ఆస్తులెలా పెరిగాయ్
### అలాంటి అల్లావుద్దీన్ అద్భుత దీపాన్ని మాకు చూపండి
### కెటిఆర్ ఆస్తులపై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ విమర్శలు

**హైదరాబాద్, నినాదం:**
కేటీఆర్‌కు ఇన్ని ఆస్తులు పెరగడానికి కారణమైన అల్లావుద్దీన్ అద్భుత దీపాన్ని చూపెట్టాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. తాము ఎన్నికల కోసం ఆస్తులు అమ్ముతున్నామని. మీకు ఆస్తులు ఎలా పెరుగుతున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు సిగ్గు, శరం ఏం లేదని షబ్బీర్ అలీ విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ అవినీతిపై ఓపెన్ చాలెంజ్ చేశారు. ఉద్యమంలో కూడా కేటీఆర్ ఆస్తులు ఎలా పెరిగాయని ఆరోపించారు.

5

## నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి
- ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి
- హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు



**హైదరాబాద్, నినాదం:**
నాలెడ్జ్ ఎకానమిలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## నా కోసం ఏమీ నిర్మించుకోలే..
- నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు
- కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, (నినాదం):**
మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢల్లీసీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది.



2లో..




## గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ

దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

## ఫార్ములా ఈ కార్ కేసులో మళ్లీ పిలుపు

దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తప్పకుండా హాజరుకావాలని ఈడీ నోటీసులు పంపింది. కాగా ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు. దీనికి వారు సానకూలంగా స్పం దించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో ఏసీబీ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఆ తీర్పు వచ్చిన తర్వాత విచారణకు హాజరయ్యే విషయంపై నిర్ణయం తీసుకోవాలని బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను ఈ నెల 7న హాజరు కావాలని ఈడీ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. హైకోర్టు తీర్పు తర్వాతే... కేటీఆర్ విచారణకు హాజరవుతారా లేదా అనే విషయం తేలే అవకాశం ఉంది.

## వరుసగా కల్వకుంట్ల ఫ్యామిలీ ఆస్తులెలా పెరిగాయ్

శుక్రవారం గాంధీభవన్‌లో షబ్బీర్ అలీ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ ఐఏఎస్ అఫీసర్లను బకరాలను చేశారని మండిపడ్డారు. 2008లో రూ.4.32 కోట్ల అఫిడవిట్ చూపించిన కేటీఆర్ 2009లో రూ. 7.99 కోట్లు చూపించారని.. ఇన్ని ఆస్తులు ఎలా పెరిగాయని నిలదీశారు. 2023లో రూ. 50 కోట్లకు పైగా కేటీఆర్ ఆస్తులు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కవితల ఆస్తులు కూడా భారీగా పెరిగాయని ఆరోపించారు. గతంలో పార్లమెంటు జరిగే సమయంలో రేవంత్ రెడ్డిని అరెస్టు చేసేటప్పుడు రూల్స్ గుర్తుకు రాలేదా అని షబ్బీర్ అలీ ప్రశ్నించారు. ధర్నాచౌక్ దగ్గర బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధర్నాచేయడం చాలా వింతగా ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసిన ధర్నాచౌక్ దగ్గరకు.. ఇప్పుడు కవిత వెళ్లి ధర్నా చేయడం నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. బీసీల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ధ్వజమెత్తారు. కవిత, కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందుకు వెళ్లి ధర్నా చేయాలని అన్నారు. పదేళ్ల పాలనలో బీసీలకు ఏం చేయనందుకు ఫార్మ్‌హౌస్ దగ్గర ధర్నా చేయాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో మీ కార్యవర్గంలో ఎవరైనా బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు. ఒక బీసీ మహేష్ గౌడ్‌ని పార్టీ అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ చేసిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ కులగణనను కూడా విమర్శించిదని మండిపడ్డారు. అలాంటి బీఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## పాతబస్తీలో మెట్రో పనులు షురూ

దారుల్‌షిఫా, ఆలిజాకోట్ల, హరిబౌలి, మీర్ మోమిన్‌దైరా, లాల్‌దర్వాజా మోడ్, ఆలియాబాద్ జెండా, ఫలక్‌నుమా మీదుగా చేపడుతున్న నిర్మాణంలో 1,100 ఆస్తులు కోల్పోతున్నట్లు హెచ్‌ఏఎంఎల్ అధికారులు గతంలోనే ప్రకటించారు. వీటికి సంబంధించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దశలవారీగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఆస్తులు కోల్పోతున్న వారికి గజానికి రూ.81 వేలు ఇస్తున్నట్లు ఇటీవల హెచ్‌ఏఎంఎల్, రెవెన్యూ అధికారులు ప్రకటించారు. దీనికి అంగీకరించే వారు రసూల్‌పురాలోని మెట్రో భవన్‌కు వచ్చి డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేసుకోవాలని సూచించారు. దీంతో పాత బస్తీలోని ఆయా ప్రాంతాలకు చెందిన బాధితులు పది రోజులుగా మెట్రో భవన్‌కు తరలివెళ్తూ ఆ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు. ఇప్పటివరకు 189 ఆస్తులకు సంబంధించి యజమానులు సమ్మతి లేఖలు ఇచ్చినట్లు ఓ అధికారి తెలిపారు. మరో నాలుగు రోజుల్లో 300 మంది వచ్చే అవకాశం ఉందని చెప్పారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, ఎంపీ చేతుల మీదుగా బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన మరుసటి రోజు నుంచే పాత బస్తీలో కూల్చివేతలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హెచ్ ఏఎంఎల్ అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తొలి విడతలో 50 మందికి కలెక్టరేట్‌లో చెక్కులు పంపిణీ చేసి, మిగతా వారికి మెట్రోభవన్‌కు పిలిచి అందజేయనున్నారు. చెక్కులు తీసుకున్నవారి ఆస్తులను వరుసగా తొలగించనున్నారు.

## నాకోసం ఏమీ నిర్మించుకోలే..

గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిరదన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడిరచారు. జుగ్గి–జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.



# టార్గెట్ 2050



నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్‌ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్ర స్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రికింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశిరచిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిరదని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్‌లు తయారు చేయించాలని చెప్పారు. మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు

### 80 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు

### అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు

### కేంద్రమంత్‌రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్

న్యూఢిల్లీ :
త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీటర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడిరచారు. మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ–ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్దా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్దా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడిరది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

మెదక్ :
మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, ఆటో ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన నర్సాపూర్ పట్టణ సమీపంలోని మెదలమ్మ గుడి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రెండు ఆటోలను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పాఠశాలలకు ఆదివారాలు కాకుండానే తొమ్మిది సెలవులు

హైదరాబాద్ :
కొత్త ఏడాది మొదటి నెలలోనే ఆదివారాలు కాకుండా ఏకంగా తొమ్మిది సెలవులు వచ్చాయి. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని పాఠశాలలకు 2025 జనవరిలో తొమ్మిది సెలవులు ఉండబోతున్నాయి. పబ్లిక్ హాలీడేస్, పండగ సెలవులు, జయంతి వేడుకలు అన్నీ కలిపి ఏకంగా తొమ్మిది రోజులపాటు సెలవులు రావడంతో విద్యార్థులు ఉబ్బితబ్బిపోతున్నారు. తెలంగాణ క్యాలెండర్ ప్రకారం జనవరి నెలలో నాలుగు సాధారణ సెలవులు ఉన్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న, భోగి పండగ నేపథ్యంలో జనవరి 13న, సంక్రాంతి సందర్భంగా జనవరి 14, గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో జనవరి 26న సెలవులు ఉన్నాయి. ఈ సెలవుల్లో హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేయనున్నారు. ఆదివారాలు, సాధారణ సెలవులు కాకుండా మరో మూడు ఆప్షనల్ హాలిడేస్‌ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. హజ్రత్ అలీ జయంతి సందర్భంగా జనవరి 14న, కనుము నేపథ్యంలో జనవరి 15న, షబ్–ఎ–మెరాజ్ జన్మదినం సందర్భంగా జనవరి 25న ఆప్షనల్ హాలీడేస్ ఇచ్చింది. అలాగే సెకండ్ సాటర్ డే సందర్భంగా మరో సెలువు విద్యార్థులకు ఇవ్వనున్నారు. జనవరి 14న హజ్రత్ అలీ పుట్టినరోజు సెలవుదినం కాగా, అదే రోజు సంక్రాంతి పండగ వచ్చింది. అయితే తెలంగాణలోని అన్ని పాఠశాలలు ఆప్షనల్ హాలీడేస్ ప్రకారం మూసివేయరు. షబ్–ఎ–మెరాజ్ జయంతికి మైనారిటీ పాఠశాలలకు మాత్రమే సెలవు ఇవ్వనున్నారు. దీంతో ఆదివారాలు కాకుండా ఏకంగా 9 రోజులు విద్యార్థులకు సెలవులు వచ్చినట్లు అయ్యింది. ఇన్నేసి సెలవులు ఉండడంతో విద్యార్థులు ఎగిరి గంతేస్తున్నారు.

## అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ పూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## పింఛన్‌దారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్

**ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ పొందేలా చర్యలు**

న్యూఢిల్లీ :
ఈపీఎస్ పింఛన్‌దారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్ చెప్పింది. దేశంలోని ఎక్కడి నుంచైనా, ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ తీసుకునేందుకు వీలు కల్పించింది. ఇందుకోసం తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ సిస్టమ్‌నుదేశంలోని అన్ని ప్రాంతీయ కార్యాలయాలకు విస్తరించినట్లు కార్మిక మంత్రిత్వశాఖ తెలిపింది. దీనివల్ల 68 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనకరమని పేర్కొంది. ప్రస్తుతం పెన్షన్ పంపిణీ వ్యవస్థలో డీసెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉంది. దీని వల్ల ప్రస్తుతం ఈపీఎఫ్ఓ జోనల్/ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3–4 బ్యాంకులతో మాత్రమే ఒప్పందాలు కలిగి ఉన్నాయి. దీంతో పింఛను ప్రారంభ సమయంలో పింఛనుదారులు ధ్రువీకరణ కోసం సంబంధిత బ్యాంక్‌కు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. కొత్తగా తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ విధానం వల్ల బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం తప్పింది. అంతేకాదు పింఛన్ విడుదలైన వెంటనే ఆ మొత్తం ఖాతాలో జమ అవుతుంది. సెంట్రలైజ్డ్ వ్యవస్థ వల్ల పెన్షనర్లు దేశంలోని ఏ ప్రాంతానికి మారినా ఇబ్బంది ఉండదు. ఒక ఆఫీసు నుంచి ఇంకో ఆఫీసుకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌ను బదిలీ చేయాల్సిన అవసరం లేదని కార్మిక శాఖ తెలిపింది. ఏ బ్యాంక్‌కు చెందిన ఏ శాఖ నుంచైనా పింఛన్ పొందే వీలుంటుందని తెలిపింది. ముఖ్యంగా రిటైర్మెంట్ తర్వాత సొంత ప్రాంతాలకు తరలివెళ్లే వారికి సెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంది. తొలుత అక్టోబర్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. నవంబర్‌లో రెండో దశ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టారు. జనవరి 1 నుంచి పూర్తి స్థాయిలో దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేందని అన్నారు. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారని, పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారన్నారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారన్నారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని'' కవిత మండిపడ్డారు.



MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహా-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఈ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహా-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | నర్ర హేమలత, నర్ర ఆంజనేయులు, నర్ర రాజేష్, నర్ర రామచంద్రం/ NHL01110002583/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-502248, మెదక్, మదూర్ పోస్ట్, శంకరంపేట (ఆర్), అంగన్‌వాడీ స్కూల్ దగ్గర, మెదక్ రిజిస్ట్రేషన్, శంకరంపేట, మదూర్ పోస్ట్, శాలిపేట, సర్వే నెం. 672/ఎ/2 లోని ఇ.నెం. 9-93/1. సరిహద్దులు: తూర్పు: కేసరి రామయ్య యొక్క వ్యవసాయ భూమి, పడమర: యజమానుల వ్యవసాయ భూమి, దక్షిణం: మాలే భూపాల్ యొక్క వ్యవసాయ భూమి, ఉత్తరం: ముత్యము చిరంజీవులు యొక్క వ్యవసాయ భూమి. | 10-09-2024 & Rs.905480/- | 30-12-2024 |
| 2. | కొత్తురి రాజమణి, కొత్తురి భాను ప్రసాద్/ MHL01090010858/ కరీంనగర్ | తెలంగాణ-505451, కరీంనగర్, దేశరాజుపల్లి పోస్ట్, కరీంనగర్ జిల్లా, రామడుగు మండలం, దేశరాజుపల్లి గ్రామంలోని సర్వే నెం. 332లో మొత్తం 181.33 చ.గ.లలో 593.37 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం. 3-137/8తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొత్తూరి దుర్గయ్య గృహము, పడమర: జీపి సిసి రోడ్డు, దక్షిణం: జీపి సిసి రోడ్డు, ఉత్తరం: లింగంపల్లి నర్సయ్య గారి షెడ్డు. | 03-09-2024 & Rs.404681/- | 30-12-2024 |
| 3. | పిట్టల లక్ష్మీ, పిట్టల రాములు, పుప్పాల మోహన్/ NLAP0109003191/ కరీంనగర్ | తెలంగాణ-505302, కరీంనగర్, వేములవాడ పోస్ట్, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎంఆర్ఓ కార్యాలయం దగ్గర, వేములవాడ టౌన్ & మండలం, అంజనీనగర్ వద్ద 354.37 చ.గ.లు & 583.00 చ.గ.లు & 358.87 చ.అ.ల విస్తీర్ణములో ఇ.నెం. 8-2-145, 8-2-146, 8-2-146/1తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పిట్టల శ్రీనివాస్ యొక్క ఖాళీ ప్రదేశముతో పాటు గృహము, పడమర: రోడ్డు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. | 03-09-2024 & Rs.883302/- | 30-12-2024 |
| 4. | పర్వీన్ మహమ్మద్, మహమ్మద్ ఫరీద్, మహమ్మద్ మున్నెబీ/ MLAP0109003080/ కరీంనగర్ | తెలంగాణ-505209, కరీంనగర్, గోదావరిఖని పోస్ట్, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, జనగాం రెవెన్యూ గ్రామంలోని గోదావరిఖని, శివాజీనగర్‌లో మొత్తం 51.93 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ ఏరియాలో 447.37 చ.అ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 16-2-177/1తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇ.నెం. 16-2-177తో యాదగిరి & దారి, పడమర: ఇ.నెం. 16-2-180తో ఎం. హనుమంతు, దక్షిణం: ఇ.నెం. 16-2-178తో జి. వెంకటేశ్వర్లు, ఉత్తరం: కొనుగోలుదారు ఖాళీ ప్రదేశము. | 03-09-2024 & Rs.469165/- | 30-12-2024 |
| 5. | దుంప ఎల్లమ్మ, దుంప వెంకటయ్య/ MHL01090010358/ కరీంనగర్ | తెలంగాణ-505001, కరీంనగర్, కరీంనగర్ శివారు, పోస్ట్ కరీంనగర్ జిల్లా, కరీంనగర్ సిటీ, అంబేద్కర్ రోడ్, సివిల్ హాస్పిటల్ రోడ్ వద్ద ఇ.నెం. 6-6-695 ఆవరణములో 95.22 చ.గ.ల విస్తీర్ణముతో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇ.నెం. 6-6-694తో కనకమ్మ గృహము & 5' ప్యాసేజ్, పడమర: 6-6-717/1తో జక్కయ్య గృహము, దక్షిణం: 6-6-699తో పోచయ్య గృహము, ఉత్తరం: 6-6-718తో ధువాసి సత్తయ్య గృహము. | 03-09-2024 & Rs.508210/- | 30-12-2024 |
| 6. | జనగాం నర్సయ్య, జనగాం అవినాష్, తగరపు వెంకటేష్/ NLAP0109003368/ కరీంనగర్ | తెలంగాణ-505209, గోదావరిఖని పోస్ట్, కరీంనగర్ శివాలయం దగ్గర, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, గోదావరిఖని, మార్కండేయ కాలనీ, మల్కాపూర్ వద్ద సర్వే నెం. 104/ఎలో 243.72 చ.గ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 21-2-82/3/1/2/1 (పిటిఐ నెం. 1104042300) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వి. శ్రీనివాస్ గౌడ్ ఖాళీ ప్రదేశము, పడమర: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇ.నెం. 21-2-82/3/1/2తో జి. నర్సయ్య గృహము, ఉత్తరం: పి. ఆనంద్ ఖాళీ ప్రదేశము. | 03-09-2024 & Rs.1008984/- | 30-12-2024 |

తేది: 04.01.2025, ప్రదేశము: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రాష్ట్రంలో రియల్ వ్యాపారానికి మంచి భవిష్యత్తు ఉంది

## శ్రీ బాలాజీ వెంచర్ డైరీని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జనవరి03( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోలో రియల్ వ్యాపారం ముందంజలో ఉందని, ఆ రంగంలో పెట్టుబడి పెట్టిన వారికి మంచి భవిష్యత్తు ఉందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం తన నివాసంలో శ్రీ బాలాజీ వెంచర్ నూతన డైరిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చెందిన రియల్ వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నూతన వెంచర్లు వేసి ముందంజలో ఉండటం జిల్లాకి గర్వకారణం అని అన్నారు. శ్రీ బాలా జీ వెంచర్ నిర్వాహకుల వత్సవాయి రవి ఈ రంగంలో అడుగుపెట్టి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పిం చడం గొప్ప విషయమని అన్నారు.ఇప్పటికే రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌తో పాటు, వివిధ జిల్లా ల్లో నూతన వెంచర్లు ఏర్పాటు చేసి సుమారు 1000 మంది కి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యాపారం చేసే ఎవరికైనా తన మద్దతు ఉంటుందని అన్నారు. అనంతరం మంత్రి పొంగులేటిని వత్సవాయి రవి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఎంపీపీ గోసుమధు మార్కెటింగ్ డైరెక్టర్స్: తాజుద్దీన్, శ్రీశైలం, గాలి నారాయణ, తోట వెంకటేశ్వర్లు, జానీపాషా కళ్యాణ్ చౌదరి, వసీమ్ ,చారి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
**అస్సెట్ రికవరీ బ్రాంచ్**
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038.
Mail id: ubin0556009@unionbankofindia.bank

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సందలి రూల్ 6(2)/ 8(6) క్రింద**

రుణగ్రహీత పేరు: మెస్సర్స్ వజాహత్ ఏజన్సీస్ (ప్రొప్రైటర్: మీర్ వజాహత్ అలీ), బ్రైట్ స్కూల్ దగ్గర, ఎద్గా రోడ్, పిట్లం (గ్రా&మం), కామారెడ్డి జిల్లా, తెలంగాణ 503310, **ప్రొప్రైటర్ & హామీదారు: శ్రీ మీర్ వజాహత్ అలీ,** బ్రైట్ స్కూల్ దగ్గర, ఎద్గా రోడ్, పిట్లం (గ్రా&మం), కామారెడ్డి జిల్లా, తెలంగాణ 503310, **హామీదారు సహిత తనఖాదారు: శ్రీమతి రజియా సుల్తానా భర్త లేట్ అయూబ్ అలీ,** ఇం.నెం. 9-96/8/ఎ3, బ్రైట్ స్కూల్ దగ్గర, ఎద్గా రోడ్, పిట్లం (గ్రా&మం), కామారెడ్డి జిల్లా, తెలంగాణ 503310.

విషయం: **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీమతి రజియా సుల్తానా భర్త లేట్ అయూబ్ అలీకు చెందిన ఆస్తి అమ్మకము.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెం.249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్- 500038 తెలంగాణ** వారి సెక్యూర్డ్ క్రెడిటార్ వారు **తేది: 29-10-2022**తో గల డిమాండ్ నోటీసు జారీచేసి, నిర్ణీత కాలవ్యవధిలోగా బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది. మీరు పైన పేర్కొన్న నిర్ణీత కాలవ్యవధిలోగా సదరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి **తేది: 21.01.2023**న స్వాధీనంచేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ మీరు అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము **తేది: 31-10-2024 నాటికి రూ.1,12,98,492.95** మరియు తదుపరి వడ్డీ, చార్జీలు, ధరలు, మరియు బ్యాంక్‌చే వెచ్చించిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**ఆస్తి షెడ్యూల్**

శ్రీమతి రజియా సుల్తానాకు చెంది ఉండి తెలంగాణ- 503310, కామారెడ్డి జిల్లా, పిట్లం గ్రామం మరియు మండలం, ఎద్గా రోడ్డు, శ్రీ సాయి స్కూల్ ప్రక్కన, సర్వే నంబర్ 916/ఎ లోని 1200 చదరపు గజాల విస్తీర్ణం గల ప్లాట్ పై నిర్మించబడిన ఇంటి నెంబర్ 9-96/8/ఎ3 గల నివాస మరియు స్కూల్ భవనము, ఆర్‌సిసి భవనము గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ ప్లేస్, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఇల్లు, పడమర: రోడ్డు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 01.01.2025
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది: 18.12.2024 | ఎన్‌పిఎ తేది: 08.03.2024 |
|---|---|---|
| **1. భూపేందర్ సింగ్ సర్దార్ తండ్రి లేట్ సర్దార్ టేక్ సింగ్,** వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ గురునానక్ సెంట్రింగ్ సప్లై, అత్తాపూర్, హైదరాబాద్, నివాసం: ఇం.నెం. 4-9-137/5, సిక్స్ చోని, హుడా కాలనీ, ముష్క్ మహల్, అత్తాపూర్, హైదరాబాద్-500048, ఫోన్: 6305094506. **2. సర్దార్ ప్రీతి కౌర్ భర్త సర్దార్ భూపేందర్ సింగ్,** వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 4-9-137/5, సిక్స్ చోని, హుడా కాలనీ, ముష్క్ మహల్, అత్తాపూర్, హైదరాబాద్-500048, ఫోన్: 9398181553. **3. సర్దార్ కాశ్మీర్ సింగ్ తండ్రి సర్దార్ బల్బీర్ సింగ్,** వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి (బిల్డర్), నివాసం: ఇం.నెం. 4-9-217/4/భాగము, సిక్ చౌని, హైదర్‌గూడ, రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదరాబాద్ -500048, ఫోన్: 8328224936. ...రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 42,29,485/- (రూపాయలు నలభై రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై ఐదు మాత్రమే) | రుణము మొత్తం రూ. 25,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: KRKHATF2303290001 - స్థిరాస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 337/8లో 100 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 83.6 చ॥మీ॥ల విస్తీర్ణములోని 100.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఎ.సి.పి) కలిగిన ఇం.నెం. 4-9-137/5 (పిటిఐ నెం. 1060435842) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారు, **దక్షిణం:** 20'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఇం.నెం. 4-9-281/1/ఎ/1, **పడమర:** ఇం.నెం. 4-9-286.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహా-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 03.01.2025,
ప్రదేశం: అత్తాపూర్,
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి కృషి చేసిన సావిత్రి బాయిపూలె

## నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్



**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్):** మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమా జంలో రుగ్మతలు రూపుమాప డానికి విశేష కృషి చేసిన సమా జిక ఉద్యమ కారిణి సావిత్రి బాయిపూలె జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పినించిన బిఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎదుల్లా రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,కరీంనగర్ నియోజ కవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు బిఆర్ఎస్ పార్టీ 37వ డివిజన్ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, జిల్లా నాయకులు అనుమల్ల ఉమశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నివాళులు అర్పించినారు.

# విద్యార్థుల ఆంగ్ల భాష పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు

- ఆంగ్లంలో మాట్లాడేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి
- భాష పట్ల విద్యార్థులలో భయం, మొహమాటం తొలగించాలి
- విద్యార్దులతో మాట్లాడుతూ వికెన్ లెర్న్ ఇంగ్లీష్ బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 03:(నినాదం న్యూస్):**ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం దశల వారీ గా పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శు క్రవారం కొణిజర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠ శాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నందు తరగతి గదులు, డిజిటల్ క్లాసు రూమ్‌లు తిరిగి విద్యార్థు లతో ముచ్చటించారు. వి కెన్ లెర్న్ ఇంగ్లీష్ డిజిటల్ క్లాస్ రూంలో ఇంగ్లీష్ బోధనను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కాలంలో ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం, మాట్లాడే విధానం పై విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ లో మాట్లాడారు. తప్పు అయిన సరే మనం ఇంగ్లీష్ మాట్లాడడం రోజు ప్రయత్నించాలని విద్యార్థు లను ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ భోదన కార్యక్రమం అమలవుతున్న విధానం ఉపాధ్యా యులు చెప్పే బోధన, విద్యార్థుల భాషా పురోగతి పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వి కెన్ లెర్న్ ఇంగ్లీష్ భాషా అమలుపై జిల్లా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థు లకు అందుతున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు, ఆంగ్లం మాట్లాడటంలో విద్యార్థుల పురోగతి, పాఠశాల టైం టేబుల్, తదితర అంశాలపై వివరాలు తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడు తూలి జిల్లాలోని 34 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 6వ, 7వ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థుల పురోగతి పరీక్షిస్తూ ఉండాలని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుకునేలా మనం వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో ఆంగ్లంలో సునాయసంగా మాట్లాడేందుకు చాలా సమయం పడుతుందని, విద్యార్థుల స్థితి గతులను ప్రతి క్వార్టర్ కు పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కాన్సెప్ట్ అర్థమయ్యేలా బోధన జరగాలని, క్లాస్ లో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహిస్తూ వారు కూడా ఆంగ్ల భాష మాట్లాడేలా చూడాలని అన్నారు. విద్యార్థులు తప్పులు మాట్లాడినా వెంటనే కరెక్ట్ చేయాల్సిన అవసరం లేదని, ముందు భయం, మొహమాటం లేకుండా విద్యార్థులు మాట్లాడడం ముఖ్యమని, విద్యార్థులలో నమ్మకం కలిగితే భాష నేర్చుకోవడం ఎక్కువ సమయం పట్టదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, కొణిజర్ల తహసీల్దారు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125- గాజులరామారం డివి జన్ శ్రీ చిత్తారమ్మా దేవి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్న జాతర స్వర్ణో త్సవ వేడు కల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సంధ ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా, భక్తులతో నిత్య పూజలందుకుంటున్న శ్రీ చిత్తా రమ్మ దేవి జాత రకు ప్రతీయేటా హైదరాబాద్ నగరంలోని నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఇక్కడికి విచ్చేస్తారని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంవత్సరం నిర్వహించే శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ప్రత్యేకమని స్వర్ణోత్సవ వేడుకలలో ముఖ్యంగా జాతర నిర్వహించే ఆదివారం రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, లైటింగ్ ఏర్పాటు, టెంపరరీ టాయి లెట్లు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సీసీ కెమెరాలు వంటి సదు పాయాలను ఏర్పాటుచేసి జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకముందు ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మె ల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకగా, చిత్తారమ్మ దేవిని దర్శిం చుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చగా, ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, మున్సిపల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి, జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, జిహెచ్ఎంసీ ఈఈ కిష్టప్ప, ఎస్ఐ ప్రేమ్ సాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది: 18.12.2024 | ఎన్‌పిఎ తేది: 07.08.2024 |
|---|---|---|
| **1. గుత్త జానకి రామారావు తండ్రి రామ శేషయ్య,** వయస్సు: 51 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ గ్రాఫిక ఎంటర్‌ప్రైజెస్, ఓ/ఓ: ఇం.నెం. 4-6-15/2/402, 4వ అంతస్తు, సాయి దర్శన్ ఎన్‌క్లేవ్, ఇఎస్ఐ దగ్గర, నాచారం-500076, నివాసం: ఇం.నెం. ఫ్లాట్ నెం. 501, ప్రసాదం అపార్ట్‌మెంట్స్, బాబానగర్, నాచారం, హైదరాబాద్-500076, ఫోన్: 950525698. **2. తుమ్మల దివ్య తండ్రి కృష్ణారావు,** వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. ఫ్లాట్ నెం. 501, ప్రసాదం అపార్ట్‌మెంట్స్, బాబానగర్, నాచారం, హైదరాబాద్-500076, ఫోన్: 9666998997. **3. దేగావత్ బాలాజీ తండ్రి హరియ,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 313-100/ఎ, చైకి రామ్ కాలనీ, మల్లాపూర్, హైదరాబాద్-500076, ఫోన్: 9100430073 ...రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 36,58,842/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై రెండు మాత్రమే) | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: MALKATF2401300005 - స్థిరాస్తి వివరణ:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ క్రింద, నాచారం, బాబానగర్, బ్లాక్ నెం. 6 వద్ద సర్వే నెంలు. 28 & 28/3లలో 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 16లో గల ఖాళీ ప్లాట్ భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 17, **దక్షిణం:** ప్లాట్ నెం. 15, **తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 11.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహా-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 03.01.2025,
ప్రదేశం: నాచారం,
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



**ఖమ్మం, జనవరి 03 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, నరేగ, పిఎం శ్రీ, హాస్టల్‌లో సదుపాయాలు, తదితర వాటిపై సంబంధిత అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి జిల్లాలో పీఎం శ్రీ పథకం క్రింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశించిన అభివృద్ధి పనులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈ పాఠశాల ల్లో లైట్లను గ్రీన్ పాఠశాల కాన్సెప్ట్ ప్రకారం పూర్తి స్థాయిలో ఎల్.ఈ.డీ.గా మార్చాలని, దీనికి సంబంధించి అవసర మైన బల్బులు, లైట్ల వివరాలను తెలంగాణ రెడ్కోతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు కోసం గ్రౌండ్ లెవెలింగ్, ఫెన్సింగ్ పనులు చేపట్టాలని, అవస రమైన మొక్కలను ఉచితంగా పంపిణీ చేయుటకు చర్యలు తీసు కుంటామని అన్నారు. పాఠశాల లో వాటర్ హార్వెస్టింగ్ చర్యల క్రింద ఇంకుడు గుంతల తవ్వకం కోసం ప్రతిపాదనలు తయా రు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వ యం చేసుకుం టూ నరేగా ద్వారా ఈ పనులు చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు వెలుగు మట్ల అర్బన్ పార్క్, సమీపంలో గల అటవీ ప్రాంతాల్లో పిక్నిక్ వంటివి ఏర్పా టు చేయడం ద్వారా పర్యావరణంపై అవగాహన కల్పిం చేలా చూడాలని అన్నారు. పి.ఎం శ్రీ క్రింద ప్రీ ప్రైమరీ గ్రాంటు క్రింద వచ్చే నిధులతో సమీపంలో గల అంగన్వాడి కేంద్రాల రెన్నోవేషన్ పనులు చేపట్టాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి స్థితిగతులు, బిల్లుల చెల్లింపుపై అదనపు కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం అందు బాటులో ఉన్న నిధుల నుంచి పూర్తయిన పనులకు సంబం ధించిన బిల్లులు చెల్లింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధన కోసం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్, ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటర్ పరీక్షలు ముగిసిన తర్వాత ఎంసెట్, జేఈఈ, నీట్ వంటి పోటి పరీక్షలకు శిక్షణ అందించేందుకు 150 మంది విద్యా ర్థులు, ప్రతి సబ్జెక్టుకు 4 జూనియర్ లెక్చరర్ల చొప్పున ఎంపిక చేసి వివరాలు అందించాలని సూచించారు. హాస్టల్స్‌లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు కల్పిం చుటకు చర్యలు చేపట్టాలని, డార్మెంటరీలో పిల్లల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మంచాలు, దుప్పట్లు అందుబా టులో ఉండేలా చూడాలని, పిల్లలకు డైనింగ్ ఏర్పాట్లు, హాస్టల్స్ పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని స్టోర్ రూమ్, క్లీనింగ్ ఏరియా, వంట గది పరిసరాలు సంపూర్ణ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లను పారిశుద్ధ్య పర్యవేక్షణకు ఫార్మాట్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యత అంశంలో రాజీ పడడానికి వీలు లేదని, ఒక సారి వినియోగించిన నూనె మరొకసారి వాడ వద్దని అన్నారు. ఉపాధ్యాయుల కొరత ఎక్కడ ఉన్నా వెంటనే తెలియజే యాలని, పిల్లలు విద్యలో ఎక్కడ వెనుక పడవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చాలని అన్నారు. గురుకులాల నిర్వహణకు సంబంధిం చి ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటి కప్పుడు మండల స్థాయిలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది: 18.12.2024 | ఎన్‌పిఎ తేది: 08.03.2024 |
|---|---|---|
| **1. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్ ప్రతినిధిగా దాని భాగస్వాములు ఎస్. శ్రీనివాస్ గౌడ్,** నివాసం: ఇం.నెం. 1-12-115/26/బి, సోమయ్య టవర్స్, ఎఎస్ రావునగర్, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 040-48523459. **2. ఎస్. శ్రీనివాస్ గౌడ్, తండ్రి లక్ష్మీపతి గౌడ్,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: కన్‌స్ట్రక్షన్ వ్యాపారం, ఓ/ఓ. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్, ఇసిఐఎల్, నివాసం: ఇం.నెం. 42-588/1, గ్రీన్ హిల్స్ కాలనీ, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 9949994194. **3. ఎస్. లక్ష్మి, భర్త శ్రీనివాస్ గౌడ్,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: కన్‌స్ట్రక్షన్ వ్యాపారం, ఓ/ఓ. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్, ఇసిఐఎల్, నివాసం: ఇం.నెం. 42-588/1, గ్రీన్ హిల్స్ కాలనీ, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 9059993562. **4. ఆదుల వెంకటేష్ గౌడ్, తండ్రి నర్సింహా గౌడ్,** వయస్సు: 44 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 1-48, మెయిన్ రోడ్, యాపల్ల, మహబూబ్‌నగర్ జిల్లా-509401, ఫోన్: 9010903989. ...రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 94,76,448/- (రూపాయలు తొంభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల నలభై ఎనిమిది మాత్రమే) | రుణము మొత్తం రూ. 80,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: SECU5TF2103310010 - స్థిరాస్తి వివరణ:** హైదరాబాద్-500062, ఇసిఐఎల్, గ్రీన్ హిల్స్ కాలనీ, నివాస ఇం.నెం. 42-588/1 (కొత్త నిర్మాణం). తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ, మౌలాలి గ్రా॥ పార్ట్ II, సర్వే నెం. 357/2లోని భాగము నందు 275 చ॥గ॥లు (దానికి సమానమైన 229.9 చ॥మీ॥లు) విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 37 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 36 (మదన్ మోహన్), **తూర్పు:** ప్లాట్ నెం. 42, **పడమర:** 25' వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహా-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 03.01.2025,
ప్రదేశం: ఇసిఐఎల్,
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



# పథకాల అమలు పక్కాగా సాగాలి!

సంపాదకీయం

పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొన సాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్ధకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజనాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండిరచే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలో మీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణతో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

# ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి

## పథకం పొడిగించిన నేపథ్యంలో రైతుల్లో చర్చ చేయాలి

న్యూఢిల్లీ :

**2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి.**

రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారత దేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారత దేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధాన మంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారత దేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతి యేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.




### 2024లో 4 కోట్ల మందికి

పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడిరచారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు.

### సాంకేతిక కార్యక్రమాలకు

అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. విస్తృత అమలుతో, పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈశాన్య రాష్ట్రాల రైతులందరినీ ప్రాధాన్యతా ప్రాతిపదికన సంతృప్తిపరిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, మరింత ముందుకు సాగుతామని కేంద్ర మంత్రి తెలిపారు.

అవసరమయ్యే నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

# భారతీయ గ్రంథాలు... కీర్తి సంకేతాలు

## 35వ పుస్తక మహోత్సవం



అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వ హించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంధానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్ధశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాధా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెప లాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళపత్ర, బూర్జ పత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా లైతే, తిరిగి ప్రతి లేఖనాలవు తాయి. మనిషి అజ్ఞానంతోనో, తెలియకో, విలువ స్వార్ధపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన ఆరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, ఆఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసు కెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రాతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తానత్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంధాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృ తిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంధాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడు కునేది. ముద్రణా యంత్రాల ఆధునీ కరణ జరిగింది. మరీ ముఖ్యంగా డిజిటలైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అంద మైన ముద్రణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు" ఉపయోగ పడు తున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గు ముఖం పట్టలేదు. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవు తున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనా త్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ఇలాంటి స్థితిలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం చాలా ఉపయుక్తం.

1989 అక్టోబరు 29 నుంచి నవంబరు 8 వరకు విజయ వాడలో మొదటి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. 1980ల్లో రాజమండ్రిలో ఒక దశాబ్దం పాటు పుస్తక మహోత్సవాన్ని అక్కడి నిర్వాహకులు నిర్వహించారు. ఆ పుస్తక ప్రదర్శనలో భాగంగా విజయ వాడలోని ప్రముఖ ప్రచురణ కర్తలు పుస్తక దుకాణాల యజమానులు పాల్గొనేవారు. రాజమండ్రి పుస్తక ప్రదర్శన నిలిపి వేయడంతో నేషనల్ బుక్ ట్రస్ట్ సహాయంతో 1989 అక్టోబరు 29 నుంచి నవంబరు 8 వరకు విజయవాడలో మొదటి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆ స్ఫూర్తితో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిఏటా విజయ వాడ పుస్తక మహోత్సవం గత 34 ఏళ్లుగా విజయ వాడ నగరంలో కొనసాగించడం అభినందనీయం.

ఈ ఏడు జనవరి 2 నుంచి 12 వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విజయవాడ బుక్ ఎక్జిబిషన్ కొనసాగుతుందని వీబీఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్ నాయుడు తెలిపారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వరరావు, ప్రధాన సాహిత్య వేదికకు రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు, విద్యార్థుల కార్యక్రమాలు నిర్వహించే ప్రతిభా వేదికకు రతన్‌టాటా పేర్లు పెట్టినట్లు వీబీఎఫ్ఎస్ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య పేర్కొన్నారు. ఈ ఏడాది 294 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈసారి ఎక్కువగా ఇంగ్లీషు బుక్ పబ్లిషర్లు రానున్నారు. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా 10శాతం రాయితీ ఇస్తారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.


బహు భాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే అవుతుంది. అందుకే చాలా మందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జారతలో కొలిచినట్లే, గ్రంథాలను పరమ పవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనే వారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బృందాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచిపోలేని అనుభూతులను మిగులుస్తుంది అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.

# అందుల జ్ఞాన ప్రదాత లూయీ బ్రెయిలీ..

**(జనవరి 4 న అంధుల దినోత్సవం, లూయీ బ్రెయిలీ జన్మ దిన సందర్భంగా.)**

అందులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు లూయి బ్రెయిలీ. పారిస్ దగ్గరలోని కురువే గ్రామంలో 1809 జనవరి 4న ఈయన జన్మించాడు. ఈయన ప్రమాదవశాత్తు కంటిచూపు కోల్పోయాడు. ప్యారిస్లో 1784లో వాలంటీర్ ప్రారంభించిన అందుల పాఠశాలలో చదువుకోవడానికి వెళ్ళినాడు. అప్పటికి అమలులో ఉన్న లైన్ టైపు పద్ధతిలో చదువుకొని 17 సంవత్సరాల వయసులోనే అదే పాఠశాలకు బోధకుడిగా నియమించబడ్డాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ రాత్రివేళ అందులో తేలికగా చదవ గలిగే, రాయగలిగే లిపి తయారుచేశాడు. ఒక గీతగా కాకుండా చుక్కలుగా ఉంటే చదవడం తేలికని భావించాడు. 1821లో చార్లెస్ బార్బియర్ అనే సైనిక అధికారి సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారాన్ని గుర్తించేందుకు 12 చుక్కలతో సంకేతలిపిని తయారు చేశారు. దీని గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలకు ఆరు చుక్కలు తగ్గించి వాటిని పేర్చుతూ అక్షరాలు ,పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలు రూపొందించారు. ఈ ఆరు చుక్కల సంకేతం 250 గుర్తులతో భాషను రూపొందించి నవయుగ వైతాళికుడు అయ్యాడు. నేడు అందుల పుస్తకాలన్ని లిపిలో ఉంటాయి. ఇతరులు సహాయం లేకుండా వారు చదవగలరు, రాయగలరు. అందులకు జ్ఞాన వెలుగులు ప్రసాదించిన లూయీ బ్రెయిలీ 1852 జనవరి 6న 43 ఏళ్ల చిన్న వయసులోనే అస్తమించారు. మరణ శతాబ్ది సందర్భంగా 1952లో ఆయన అస్థికలను పారిస్ లోని పాందియన్ కి మార్చి విశిష్ట వ్యక్తిగా గౌరవించారు. మన దేశం ఆయన బొమ్మతో కూడిన రెండు రూపాయల నానాన్ని విడుదల చేసింది. అమెరికా దేశం డాలర్ నాణాన్ని కూడా విడుదల చేసింది.వీరిని గౌరవించుద్దాం.వీరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. బడ్జెట్ లో వీరి అభ్యున్నతికి అధిక శాతం నిధులు కేటాయించాలని మనవి.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134.**





# ట్రంప్ రాకకకు ముందే అనేక డిమాండ్లు

### ఓపిటిపై అప్పుడే మొదలైన ఆందోళనలు

వాషింగ్టన్ :

ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు.. ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

## నూతన 'ఉత్సాహంతో
# ఉత్తమ సేవలందించండి

**2025 క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ:** నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో పనిచేసి జిల్లా నుఅభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. పీ ఎన్జీజీవో ఎన్టీఆర్ జిల్లాశాఖ 2025 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలందించ డంలో ఉద్యోగులది కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అభివృద్ధిలో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర అ 2047 దార్శనిక ప్రణాళికను విడుదల చేసిన నేపథ్యంలో ప్రణాళికలోని లక్ష్యాల సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో, వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంలోనూ జిల్లా ఉద్యోగులు ముందుంటారన్నారు. ప్రగతి విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణతో కృషిచేస్తున్నారని.. ఆయన సారథ్యంలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం జరుగుతోందన్నారు. ఃార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు పి.రమేష్, కోశాధికారి బి.సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు వి.నాగార్జున, ఎం.రాజుబాబు, జి.రామకృష్ణ, ఆర్.శ్రీనివాస్, ఎం.గోపాలకృష్ణ, బీవీ రమణ, కె.శివలీల, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాస్, పి.రాజశేఖర్, సీహెచ్ మధుసూధనరావు, ఎస్కే ఖాసిం సాహెబ్, వీవీ ప్రసాద్, టి.విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను మభ్యపెట్టి అవయవాల తస్కరణ

- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు
- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హెచ్చరిక



**గుంటూరు:** పేదలను మభ్యపెట్టి అవయవాలు తీసుకునే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. అవయవ దానంపై మెడికల్ కళాశాల్లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. అవయవ దానంపై ప్రజల్లో అవగాహన తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోజుకు 5 బ్రెయిన్ డెడ్ కేసులు వస్తున్నాయని చెప్పారు. అవయవ దానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఈ సమయంలో మంత్రికు నిరసన సెగ తాకింది. మెడికల్ పీజీ కౌన్సెలింగ్‌లో అక్రమాలపై తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సెలింగ్‌లో లోపాలు మంత్రికి చెప్పుకునేందుకు తల్లిదండ్రులు వచ్చారు. సమస్య చెబుతున్న వినకుండా మంత్రి సత్య కుమార్ ముందుకు వెళ్లిపోయారు. మంత్రి సత్యకుమార్ తీరుపై తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. వైద్యశాఖ నిర్లక్ష్యంతో మెడికల్ విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. అయితే మెడికల్ పీజీ కాలేజ్ కౌన్సెలింగ్ వివాదంపై మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించారు. జగన్ ప్రభుత్వం నిర్వాకం వల్లే మెడికల్ పీజీ కౌన్సెలింగ్‌లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కోర్టు తీర్పుల వల్లే పీజీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వేసిన కమిషన్ అనేక విషయాలను పరిగణనలోకి తీసుకోలే దన్నారు, శాస్త్రీయ అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి మేలు జరుగుతుందో చూస్తామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. వైద్య శాఖలో ఖాళీలను భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## మరోమారు లండన్ పర్యటనకు జగన్

**అనుమతి కోసం సిబిఐ కోర్టులో పిటిషన్**



**హైదరాబాద్:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. మరో సారి విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమవుతోన్నారు. ఈ నేపథ్యంలో తన విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ.. శుక్రవారం ఆయన సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల.. అంటే జనవరి 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తన విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఆ పిటిష న్‌లో మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కుటుంబ సమేతంగా తాను లండన్ వేళ్లాలనుకొంటున్నట్లు వైఎస్ జగన్.. తన పిటిషన్‌లో పేర్కొన్నారు. వైఎస్ జగన్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐని కోర్టు ఆదేశించింది. సీబీఐ కౌంటర్ దాఖలు చేసిన అనంతరం కోర్టులో వాదనలు ప్రారంభంకానున్నాయి. గతేడాది ఎన్నికల్లో ఆంధ్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ పూర్తయింది. అనంతరం వైఎస్ జగన్ తన కుటుంబంతో కలిసి లండన్ పయనమైయ్యారు. ఎన్నికల ఫలితాల ముందు ఆయన స్వదేశానికి తిరిగి వచ్చారు. అయితే ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. దీంతో తమకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ రాశారు. ఇదిలా ఉండగా.. వైసీపీ అగ్రనేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి.. సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎదుట హాజరుకానున్నారు. కాకినాడ సీ పోర్టు లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని వాటాలను విజయసాయిరెడ్డి బలవంతంగా లాగేసుకున్నారంటూ గతంలో ఈడీకి కర్నాటి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఈడీ.. విజయసాయిరెడ్డి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు గుర్తించింది. అందులోభాగంగా సోమవారం తమ ఎదుట హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి నోటీసులు జారీ చేశారు.

## నాలెడ్జ్ ఎకానమీలో
# ఉన్నత స్థితికి ఎదగాలి

- ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి
- హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు



**హైదరాబాద్:** నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమా ఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు' అని చంద్రబాబు అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి...

తెలుగు భాష, సాహి త్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదే శాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు అవుతారని సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా దత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయ వాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి.

# గంజాయి పట్టివేత : ఎనిమిది మంది అరెస్ట్...

**పట్టణంలోని మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి**



**కోదాడ, జనవరి 3 (నినాదం న్యూస్):** మునగాల మండలం పరిధిలోని నరసింహపురం గ్రామ శివారులో గంజాయి విక్రయిస్తూ, కొనుగోలు చేస్తున్న 8 మంది నిందితులను అరెస్టు చేయగా ఒకరు పరారైనట్లు కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గంజాయి నిందితులకు సంబంధించిన వివరాలను శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఏ-1 సీతారాం పంగి చిత్రకొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో గంజాయిని గుర్తు తెలియని వాళ్ళ దగ్గర నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి కావలసిన వారికి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. గత మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా నుండి ముగ్గురు వ్యక్తులు మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన ఏ -2 కోచర్ల కేరీ, గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన ఏ -3 కోచర్ల ప్రేమ్ కుమార్, నేరేడుచర్ల మండలం సోమారం గ్రామానికి చెందిన ఏ -4 భీమిశెట్టి మహేష్ లు ద్విచక్ర వాహనాలపై సీతారామ పంగి వద్దకు వెళ్లి ఒక కేజీ గంజాయిని రెండు వేల రూపాయల చొప్పున కేజీన్నారా గంజాయిని కొనుక్కొని వచ్చారు. తెచ్చిన గంజాయిని కొంత వారు తాగడానికి ఉంచుకొని మిగిలినది చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ప్యాకెట్ 500 రూపాయలు చొప్పున అమ్ముకున్నారు. ఈ విధంగా ఇప్పటికీ రెండు మూడుసార్లు గంజాయిని తెచ్చుకుని తాగి అమ్ముకున్నారు. చివరగా గత ఏడాది డిసెంబర్ 28వ తారీఖున ఏ-4 నిందితుడు బిమి శెట్టి మహేష్ గంజాయి గురించి పంగి సీతారాం కు ఫోన్ చేసి నువ్వు గంజాయిని మా వద్దకు తీసుకువస్తే మీకు కేజీ ?10,000 ఇస్తామని మహేష్ చెప్పగా, గురు వారం రోజున రెండు కేజీల గంజాయిని తీసుకొని లారీలో భద్రాచలం నుండి ఖమ్మం మీదుగా కోదా దలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్దకు వచ్చి అనం తరం, ఏ -2 కొచ్చర్ల కేరి, ఏ -3 కోచర్ల ప్రేమ్ కుమార్ ఇరువురు కలిసి కోదాడ బైక్ మీద సీతారామను మునగాల మండలం నర్సిపురం గ్రామ శివారులో గల మిడ్ ల్యాండ్ హోటల్ వెనుక గల వెంచర్ వద్దకు తీసుకువెళ్లారు. వారు తీసుకు వచ్చిన గంజాయిని కొనుగోలు చేసేందుకుఏ -4 భీమిశెట్టి మహేష్, చిలుకూరు మండలం పోలేనే గూడెం గ్రామవాసులుఏ -6 పసుపులేటి శబరి నాథ్, ఏ -5 తిరుమగళ్ల యశ్వంత్, కోదాడ మండలం దొరకుంట గ్రామవాసులుఏ -7 వీరబో యిన మధు, ఏ -8 కొమ్మ గాని సాయి సతీష్, ఏ -9 చాపల రాకేష్ కు గంజాయిని అమ్మే క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు మునగాల పోలీ సులు చాకచక్యంగా పట్టుకున్నట్లుగా తెలిపారు. 9 మందిలో ఎ-2 నిందితుడు కొచ్చర్ల కేరి పరారీలో ఉన్నారని మిగిలిన 8 మందిని అదుపులోకు తీసుకుని వారి వద్ద నుండి గంజాయిని, నాలుగు ద్విచక్ర వాహనాలు ఒక సెల్ ఫోన్ను, స్వాధీనం చేసుకున్నామని ఇట్టి గంజాయి విలువ సుమారుగా 20,000 రూపాయల వరకు ఉంటుందని, డీఎస్పీ తెలిపారు. అరెస్టు చేసి వారిని కోర్టులో హాజరుపరచామన్నారు. గంజాయి నిందితను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ను, సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

**గంజాయి రహిత కోదాడగా మారుస్తాం...**

గంజాయి రహిత కోదాడగా మార్చడమే మా ముందున్న ప్రధానమైన లక్ష్యమని డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కోదాడ కావడంతో ఆంధ్ర నుండి ఒడిస్సా నుండి గంజాయి ఎక్కువగా రవాణా అవుతుందని, ఆ క్రమంలోనే పూర్తిస్థాయిలో నిఘా ఉంచి చాలా వరకు అదుపు చేసామ న్నారు. ఇంకా కొద్ది మోతాదులో దొరుకుతున్న గంజాయిని కూడా పూర్తిస్థాయిలో కట్టడి చేస్తామన్నారు. తప్పనిసరిగా మీడియా వారి సహకారం తమకు ఉండాలని, సమాచారం తెలిసిన మీడియా వారు మాకు తెలియజేస్తే గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి రవాణాను నిర్మూలించడంలో మాపై ఎంత బాధ్యత ఉందో మీడియా మిత్రులపై కూడా అంతే బాధ్యత ఉందన్నారు.

### మహిళా సాధికారత కోసం శ్రమించిన
## సంఘసంస్కర్తకి ఘన నివాళి

**గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి**



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** ఆడపిల్లల విద్యా కోసం నిరంతరం పాటు పడిన సామాజిక ఉద్యమకారిణి.... సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో టీ టీ యు సీ రాష్ట్ర అధ్యక్షుడుమోతే శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఘనంగా నివాళులర్పించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం మహిళలందరికీ గర్వకారణం అని అన్నారు, బాల్య వివాహాలపై అలుపెరుగని పోరాటం చేసిన, మహిళ విద్యాభివృద్ధి హక్కుల కోసం తపించిన, మహిళ సాధికారత కోసం జీవితమంతా మహిళ విద్య కై వేచించిన చైతన్య సంఘ సంస్కర్త అని దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత , టాక్ ఇన్స్పెక్టర్లు, ఇందిరమ్మ ఇల్లు సర్వే అధికారులు, రెవెన్యూ అధికారులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** గురువారం సాయంత్రం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , ఇసమీయ బజార్, గోషామ హల్ నియోజక వర్గంలోని సీనియర్ నాయకుడు దిలీప్ గనాటి గారి ద్వారా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను పొందారు. ఇలాంటి పూజలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని ఆమె అన్నారు. భక్తులంతా ఐక్యంగా ఉండి భగవంతుడి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

## ఇకపై తెలుగులోనూ ఉత్తర్వులు ఇవ్వాలి..

### ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

**అమరావతి:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఇంగ్లీష్‌తో పాటు తెలుగు లోనూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేయాలని నిర్ణయిం చింది. రెండు భాషల్లోనూ ఉత్తర్వులు ఇవ్వాలని అన్ని ప్రభుత్వ విభాగాలకు జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. మొదట ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు ఇచ్చి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని జీఏడీ తెలిపింది. ఆ తర్వాత రెండు రోజు ల్లోగా తెలుగులోనూ అవే ఉత్తర్వుల జారీకి చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉత్తర్వుల అనువాదానికి డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలు వినియోగించాలని పేర్కొంది.

### విమానాశ్రయాల
# విస్తరణపై దృష్టి

**అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి:** రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయాల్సి ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌పోర్ట్‌ల విస్తరణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చ జరిగింది.. కుప్పం ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి పరిస్థితిపై చంద్రబాబు నాయుడు.. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.. ఇక, అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందన్నారు సీఎం చంద్రబాబు.. ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌పై దృష్టి పెట్టాలని సూచించారు.. అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నంకు దగ్గరలో ఈ ఎయిర్‌పోర్ట్ ఉండే విధంగా ఏర్పాటు జరగాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టులపై గురువారం రోజు సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించిన విషయం విదితమే.. ఏపీ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసిన సీఎం.. ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం అయినా.. లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం ఈ మెట్రో రైలు ప్రాజెక్టులకు సాయం చేయాలని విషయాన్ని వెల్లడించారు.. విశాఖ, విజయవాడ లో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు సీఎం. విశాఖలో మొదటి దశలో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కిలోమీటర్ల మార్గంలో.. గాజువాక నుంచి విశాఖ స్టీల్ వరకు 4 కిలోమీటర్ల పాటు డబుల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.. విజయవాడలో రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

- సంపద సృష్టించడం..ప్రజలకు పంచడమే ధ్యేయం
- దత్తపీఠం దర్శించుకున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ:** 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం అని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు. కానీ ఆ విజన్ ఫలితాలు ఇవాళ అందరికీ కనిపిస్తున్నాయి. ఇప్పుడు విజన్-2047 గురించి ఆలోచిస్తున్నాం. సంపద రావాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి. ఈ విషయంలో ముందుకు వెళ్లడమే తప్ప వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. సీఎంకు స్వాగతం పలికిన గణపతి సచ్చిదానంద స్వామి.. తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'స్వామిజీని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. సచ్చిదానంద స్వామిజీ ఆశీస్సులు తీసుకున్నా. సమాజహితం కోసమే సచ్చిదానంద పనిచేస్తున్నారు. నా కష్టాలు తొలగాలని పూజలు చేసి నాకు ప్రసాదం అందించారు. ఆధ్యాత్మిక భావన మనలో ఉండాలి. ఎప్పుడూ యథార్థాన్ని చెప్పే పరిస్థితిలో మనం ఉండాలి. భగవంతుడి ఆశీస్సులు కూడా తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలని నేను కోరుకుంటున్నా. ఆ దిశగా కృషి చేస్తాం. ప్రజలు నాపై నమ్మకం పెట్టుకోవాలి.. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను' అని చంద్రబాబు అన్నారు. గణపతి సచ్చిదానందస్వామి మాట్లాడుతూ.. 'కృష్ణానది ఒడ్డున జరిగిన సభను మర్చిపోలేను. చంద్రబాబు కర్మయోగి.. ఆయన సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కావడం తథ్యం. ఆయనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## పేపర్ కార్మికులకు అన్యాయం జరగనివ్వను: బాబు

**అమరావతి:** రాజమహేంద్రవరం పేపర్ మిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వనని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పేపర్ మిల్లు కార్మికుల వేతన సవరణ విషయమై భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ తదితరులు సీఎంను కలిశారు. పేపరు మిల్లు యాజమాన్యం, కార్మికులకు మధ్య ఉన్న సమస్య వివరాలను నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వేతన సవరణ సమస్యకు పరిష్కారం దొరికేలా చూడాలని కోరారు. సమస్యను పరిష్కరించి కార్మికులకు అన్యాయం జరగకుండా చూస్తానని నేతలకు సీఎం చంద్రబాబు హామీఇచ్చారు.

## పెండింగ్‌లో ఉన్న అన్నిబాండ్లను
# లబ్ధిదారులకు అందించాలి

**టీడీఆర్ బాండ్లపై మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ**

అమరావతి : టీడీఆర్ బాండ్లపై కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి నారాయణ.. మున్సిపల్ కమిషనర్లు, యూడీఏల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ఈ రాత్రిలోగా వెరిఫికేషన్ పూర్తయి పెండింగ్‌లో ఉన్న అన్నిబాండ్లను లబ్ధిదారులకు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆన్‌లైన్‌లో బాండ్లను జారీ చేయాలని ఆదేశించారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా వచ్చిన టీడీఆర్ దరఖాస్తులను రెండు రోజుల్లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.. ఇక, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పలు మున్సిపాల్టీల్లో టీడీఆర్ బాండ్లలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు.. అక్రమాలు జరిగిన చోట కమిటీలు వేసి ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తోందని స్పష్టం చేశారు.. గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగిన బాండ్ల విషయంలో మినహా మిగతా బాండ్లను రిలీజ్ చేయాలని మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు..

# సింగరేణి సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- స్కూళ్లకు, కాలేజీలకు ఫర్నీచర్ అందజేత





**మణుగూరు, జనవరి 3(నినాదం న్యూస్) :** మణుగూరు సింగరేణి కాలరీస్ బొగ్గు ఉత్పత్తి తో పాటు పేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయటం చాలా అభినందనీయమని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన అభినందనీయం సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. సింగరేణి కాలరీస్ సంస్థ మణుగూరులో స్థాపించిన తర్వాతనే చాలా అభివృద్ధి జరిగిందని ఈ ప్రాంత వాసులు ఆ విషయాన్ని చిరస్మనీయంగా గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. సింగరేణి స్థాపించిన అనంతరం మణుగూరు ప్రాంతంలో అనేక కొత్త గ్రామాలు నెలకొల్పడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి ఈ ఎస్ ఆర్ గ్రాండ్ 9.75 నిధులతో ఫర్నిచర్లు టేబుల్ అందించడం చాలా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. అలాగే సింగరేణి చుట్టుపక్క గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే సింగరేణి క్యాలరీస్ ఓపెన్ కాస్ట్ గనులు ద్వారా ఉత్పన్నమయ్య దస్టును కూడా నివారిస్తూ ప్రజల ప్రాణాలు కూడా కాపాడాలని ఆయన పేర్కొన్నారు.సింగరేణి విడుదల చేసే వాయు కాలుష్యం చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి నష్ట జరగకుండా నష్ట నివారణ చర్యలు చేపట్టాలని అని పేర్కొన్నారు. సింగరేణి నమ్ముకుని ఉన్న చుట్టుపక్కల గ్రామాల్లో అనేకమంది చదువుకున్న నిరుద్యోగ యువకులు ఉన్నారని, వారికోసం సింగరేణి యాజమాన్యం తరుపున కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువకుల కోసం సింగరేణి అనుమతితో గ్రూప్ వన్ గ్రూప్ టు కోచింగ్ సెంటర్లు నెలకొల్పి యువకులకు నాణ్యమైన కోచింగ్ అందించాలని అని పిలుపునిచ్చారు. అలాగే బ్యాంకింగ్ ఆర్ ఆర్ లాంటి శాశ్వతంగా సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే యువత కోసం వాళ్ల శారీర దారుఢ్యం కోసం క్రికెట్ గ్రౌండ్ లో కూడా ఏర్పాటు చేసి యువతను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి కూడా రాబోయే కాలంలో బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. దానికోసం సింగరేణి అధికారులు కార్మికులు సమీష్టంగా కృషిచేసి లక్ష్యాలను అధిగమించాలని ఆయన అన్నారు. సింగరేణి ఓసి గనుల విస్తరణ కోసం అదనపు భూములను కేటాయించాలని దానికోసం రెవెన్యూ శాఖను జిల్లా కలెక్టర్ ను కూడా కోరనున్నట్లు ఆమె పేర్కొన్నారు అలాగే భూ నిర్వాసితుల కోసం సింగరేణి సంస్థ సరైన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు ఒక ఇండస్ట్రీ అభివృద్ధి కావాలంటే కొంత నష్టపరిహారం కూడా భరించాల్సిన అవసరం ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం మణుగూరు సింగరేణి జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ..... సింగరేణి కాలరీస్ లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి దేశానికి రాబోవు తరానికి కూడా లబ్ధి పొందే అవకాశం ఉందని అని అన్నారు. మణుగూరు పీకే వన్ పీకే టు గనులు బొగ్గు ఉత్పత్తి ముగిసే దశకు చేరుకుందని ఆయన అన్నారు. భవిష్యత్ తరాలకు బొగ్గు ద్వారా ఇచ్చే సేవలను అందించేందుకు సింగరేణి సంస్థ ద్వారా అదనపు భూములు సర్వే నిర్వహించి సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓపెన్ కాస్ట్ విస్తరణ పనులకు ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. భూ నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం తరఫున నమ్మకమైన న్యాయబద్ధమైన ప్యాకేజీని అందిస్తామని అని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిఎం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సింగరేణి కాలేజ్ తరపున స్కూళ్లకు కాలేజీలకు కుర్చీలు బెంచీలు వితరణ ఇవ్వటం జరిగింది.

## ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి



**ఆళ్లపల్లి, జనవరి 3 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని అనంతోగు ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ఆ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కొమరం శాంతారావు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమన్నారు. లింగ వివక్ష,కుల అసమానుతలపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని అర్పించారని పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆధునిక భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. ఉపాధ్యాయులుగా మనం ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్కోడు కాంప్లెక్స్ ప్రధాన ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, ప్రధానోపాధ్యాయులు కొమరం లాలయ్య, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్, ఉపాధ్యాయులు బిక్షమయ్య,లక్ష్మి నారాయణ, మమతారాణి,నాగమణి, సాంబశివరావు,మోహన్ బాబు, కృష్ణ,రాంబాయి, పద్మబాయి,అనూష, జ్యోతి, రాంబాబు,లీలావతి, లక్మి, సమ్మక్క, భద్రమ్మ, వినోద,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విప్లవమూర్తి సావిత్రిభాయి పూలే



**ఖమ్మం, జనవరి 03(నినాదం న్యూస్):** భారత తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిభాయి పూలే ఆదర్శ విప్లవ మూర్తి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు తెలిపారు. ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో పూలే జయంతి సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి –పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆడ పిల్లలకు విద్య నేర్పిన మహానీయురాలన్నారు. మహిళలు విద్య నేర్చుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని సావిత్రిభాయి పూలే నమ్మి మహిళల్లో అక్షరాస్యతను పెంచేందుకు విశేష కృషి చేశారన్నారు. కులం, మతం కూడు పెట్టదని ప్రజా చైతన్యమే మార్పుకు దోహదపడుతుందని నమ్మిన పూలే సామాజిక చైతన్యానికి కృషి చేశారన్నారు. కుల వ్యతిరేక ఉద్యమాలలో పూలే పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, సీనియర్ బిసి నాయకులు చిదిరాల వెంకటేశ్వర్లు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రావణ్, నంబూరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**ఆళ్లపల్లి, జనవరి 3 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ప్రాంగణంలో టీఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం యొక్క డైరీ క్యాలెండర్ ను మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ శాంతారావు, మర్కోడు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాబులాల్ ఆవిష్కరించారు. తదనంతరం జిల్లా కార్యదర్శి హతిరామ్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ విద్య బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసే సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ గా చెబుతూ రాబోయే కాలంలో టీఎస్ యుటిఎఫ్ సంఘం ప్రభుత్వ విద్య బలోపేతం కోసం రాజీలేని పోరాటం చేస్తుందని తెలుపుతూ మండల ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బి సురేష్, కోశాధికారి నాగేశ్వరరావు, సంఘం బాధ్యులు రవీందర్, తదితరఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే గొప్ప దార్శనికురాలు



**ఖమ్మం డిసెంబర్ 3 (నినాదం న్యూస్):** సావిత్రిబాయి పూలే చదువుల తల్లి గా , కీర్తి ప్రతిష్టలు ఆర్జించి ,మహిళా అభ్యుదయానికి , ఆర్థిక స్వవలంబనకు వారి సాధికారతకు చదువు ఆవశ్యకతను గుర్తించి , అందుకు జీవితాంతం పాటుపడిన దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం స్థానిక వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా హాజరై ప్రసంగించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి , పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఫాతిమా షేక్ , రమాబాయి , చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు కూడా పూలమాలలు వేసి , నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ , ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్. స్వర్ణకుమారి , మాజీ డిఎం అండ్ హెచ్ఓ బి. వెంకటేశ్వర్లు , రిటైర్ లెక్చరర్ కృష్ణయ్య , ఐ కె పి సిసి అనురాధ , గౌరవ సలహాదారులు బిపి. నాయక్ లు మాట్లాడారు. మహిళలు బయటకు రాని ఆనాటి పరిస్థితుల నేపథ్యంలో తన భర్త పూలే తో కలిసి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే దార్శనికత తోనే నేడు పలువురు మహిళలు అనేక రంగాలలో విస్తరించుకొని , మరిన్ని రంగాలలో దూసుకు వెళ్తున్నారని ప్రశంసించారు. చిన్న వయసులోనే వివాహం చేసుకున్నప్పటికీ చదువు ఆవశ్యకతను గుర్తించి , అను చదువుకోవటమే కాకుండా మహిళలు కూడా చదువు అవసరాన్ని గుర్తించి , అందుకు నిరంతరం పాటుపడుతూ పూర్తిగా తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. పలు మహిళా సంఘాలు , మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళల అభ్యున్నతికి , అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి వీర నారీమణుల ఆశయ సాధనకు కృషి చేయడం పట్ల అభినందనలు ప్రకటించారు. రిటైర్డ్ లెక్చరర్ రమేష్ బాబు ,సమితి గౌరవ సలహాదారులు బానోతు తారా దేవి , రిటైర్డ్ హెడ్మాస్టర్ పెద్దపాక నాగభూషణం , మరో గౌరవ సలహాదారుడు తెల్లకుల శ్రీనివాస్ లు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , సమితి నాయకులు, కార్యకర్తలు జ్యోతి, స్పందన , ప్రమీల, కవిత, భవాని, త్రివేణి, ఝాన్సీ, విజయ, వినీల ,శ్రీదేవి, నాగేంద్ర, కల్పన, సుభద్ర, జాన్ బీ , సృజన, లక్ష్మి లతో పాటు ప్రత్యేక అతిధులుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజాసంకల్ ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , పగిళ్లపల్లి నాగేశ్వరరావు ,భూక్య రమేష్ , ఉప్పెర శ్రీను , లాయర్ వీరన్న, రవీందర్ నాయక్ , సంజీవరావు, రవి , వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి మహిళా టీచర్ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి..



**ఖమ్మం, జనవరి 03(నినాదం న్యూస్):** తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి.. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సమాజంలో మహిళలు విద్యావంతుల్కైతే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్తగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పీడిత ప్రజలు, స్త్రీల విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నతురాలు అని మాజీ ఎంఎల్ఏ కొనియాడారు. సావిత్రిబాయి పూలే పాత్ర భారతీయ చరిత్రలో మరపురానిదన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపంగా సావిత్రిబాయి పూలేను అభివర్ణించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు విద్యలో రాణించినప్పుడే సావిత్రి బాయి పూలేకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళామణులు రాణించి నప్పుడే భారతదేశం సమగ్ర పురోగతి సాధిస్తుందన్నారు. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందడుగు వేసినప్పుడే చట్టసభల్లో మహిళా ప్రతినిధులు పెరిగి, కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యం సాధించగలరని అన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠినచర్యలు

- ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం, జనవరి 03( నినాదం న్యూస్):** కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠినచర్యలు..**

చైనీస్ మాంజా వినియోగం, అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్‌లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు, పక్షులకు, జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.


## ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యరగర్ల..

- ఆత్మ చైర్మన్‌గా దిరిశాల వెంకటేశ్వర్లు..



**ఖమ్మం, జనవరి 03(నినాదం న్యూస్):** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన యరగర్ల హనుమంతరావు నియమితులయ్యే అవకాశముందని సమాచారం. రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్లలో ఇదొకటి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దీనికి పాలకవర్గం ఏర్పాటుకాలేదు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత నియోజకవర్గంలోని ఈమార్కెట్‌కు ఆయన ఆశీస్సులు ఉన్నవారికే ఈ పదవి దక్కవచ్చు. కొన్నినెలలుగా అనేకమంది పేర్లు పరిశీలనకు వస్తున్నా బీసీ సామాజికవర్గానికి చెందిన హనుమంతరావుకు మంత్రి తుమ్మల మద్దతు పుష్కలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో తెదేపా, భారాస, ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న తుమ్మలకు ఆయన అనుచరుడిగా ఉంటున్నారు. ఎంపీటీసీ సభ్యుడిగా పనిచేశారు. రఘునాథపాలెం మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి హనుమంతరావు కృషి చేయటం వల్ల ఆయనకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. వైస్ ఛైర్మన్‌గా తల్లాడ రమేష్‌ను నియమించే అవకాశముందని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో పాలకవర్గాన్ని ప్రకటించే ఆస్కారముంది. 'ఆత్మ' డివిజన్ కమిటీ ఛైర్మన్‌గా రఘునాథపాలెం మండలం బూడిదంపాడుకు చెందిన దిరిశాల చినవెంకటేశ్వర్లు పేరు ఖరారైనట్లు సమాచారం.

## యాదవులకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి




**ఖమ్మం జనవరి 03(నినాదం న్యూస్):** హైదరాబాద్ నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది . ఈ కార్యక్రమానికి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్ , జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ , కార్యదర్శి రమేష్ యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ , ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి మాట్లాడారు. బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు , ప్రభుత్వాలుఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని , ఈ విషయాన్ని సహించేది లేదని , భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు . వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను, జిల్లాస్థాయి పదవులను ప్రకటించాలని , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్ , ఈశ్వరమ్మ , మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్ , మేకల రాజేందర్ , బొంతు శ్రీదేవి యాదవ్ , గొర్ల యశ్వంత్ , బొమ్మిడి శ్రీనివాస్ , పోచబోయిన శ్రీహరి , మైల్ కోల్ మహేందర్ , శేఖర్ యాదవ్ , యడ్ల హరిబాబు , తోడేటి లింగరాజు , పల్లెబోయిన శ్రీనివాస్ , వేల్పుల రవికుమార్ , మేకల మల్లికార్జునరావు మరియు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బహుజన మహిళ రిజర్వేషన్ సాధించడమే సావిత్రిబాయి పూలే ఆశయం



**ఖమ్మం, జనవరి 03(నినాదం న్యూస్):** వీర నారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో ఖానాపురం హవేలి వెంకటేశ్వర స్వామి ఆర్చ్ దగ్గర ఆఫీసు నందు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పి ఆర్ దేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారి జీవితాన్ని మనమంతా చదవాలని సూచించారు . 9 సంవత్సరాల వయసులోనే వివాహము చేసుకున్న తర్వాత చదువుకొని తొలి తరం ఉపాధ్యాయురాలు అని అన్నారు. ప్రతిఒక్కరూ ఆ మహనీయురాలి ఆశయాలని మనం ముందుకు నడపాలని తెలిపారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలు కాబట్టి ప్రతి స్కూల్లో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని పెట్టాలని మరియు పాఠ్యపుస్తకాల్లో సావిత్రిబాయి గారి జీవిత చరిత్ర ఉండేలా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ ఉపాధ్యక్షులు మంచు కిరణ్ కుమార్ , బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు , రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ , ధారా వెంకయ్య , మహిళా సంఘం జిల్లా నాయకులు సిహెచ్ సత్యవతి , భూక్య మణి , ఇనపనూరి నాగలక్ష్మి , తిప్పర్తి రమ్య , బి భవాని , టి లక్ష్మి , రమాదేవి , పి సుభద్ర , శోభ , పుసులూరి సుచిత , బి బాలాజీ , బిసి నాయకులు పెరుగు వెంకటరమణ , అడ్వకేట్ నరేంద్ర , మట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్



**ఖమ్మం, జనవరి03 (నినాదం న్యూస్):** రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్ ని ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు నియమించారు. శుక్రవారం బల్లేపల్లిలోని పుష్ప ఫ్యామిలీ రెస్టారెంట్లో ఖమ్మం జిల్లా రియల్ ఎస్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో కాటేపల్లి జనార్ధన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రఉపాధ్యక్షులు పెద్దిరాజు, కార్యదర్శులు కోట వెంకటరెడ్డి,అన్నం వీర ప్రసాద్, జిల్లా నాయకులు బుర్ర సురేష్ బాబు,ఎస్కే అన్వర్ పాషా, కే కైలాష్, పఠాన్ జానీ, జల్ది శ్యాము, పామర్తి నాగేశ్వరరావు, మదర్, ప్రసాద్ రెడ్డి, కన్నారావు, దేవుళ్ళ వెంకట్, పాశం నరేష్, నున్న కృష్ణప్రియ, వెంకటకృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**ఖమ్మం, జనవరి 03 (నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల తహశీల్దార్ గారికి మండల లంబాడీలు కలసి సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలల్ మహారాజ్ ప్రాంగణంలో మహారాజ్ గారి మందిర నిర్మాణం కొరకు స్థలం కేటాయించి మందిర నిర్మాణనికి సంభందించి ప్రభుత్వ తరుపున అవసరమైన పేపర్స్ మరియు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల లంబాడి (గిరిజన) నాయకులు బదవాత్ నంద్యా నాయక్, అంగోతు జగ్య నాయక్, మాలోత్ రాము నాయక్, భూక్యా రాంబాబు నాయక్, బోడ ఉపేందర్ నాయక్, ధరావత్ రామమూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్న చంద్రకళ



**మహాముత్తారం, జనవరి 3(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ టీచర్ గా పనిచేస్తున్న చంద్రకళ జిల్లా స్థాయి ఉత్తమ టీచర్ అవార్డును అందుకున్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భూపాల్‌పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి రాజేందర్, సెక్టరియల్ అధికారుల చేతుల మీదుగా ఆమె ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం అందుకున్నారు. సుమారు 26 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో పనిచేసి విద్యార్థులను ఉన్నత పౌరులుగా ఎదగడానికి కృషి చేసారని అన్నారు. ములుగుపల్లి పాఠశాలలో ఆమె సేవలు ఎనలేనివన్నారు. ములుగుపల్లి పాఠశాల సోషల్ టీచర్ చంద్రకళకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, పెనుకుల యాదగిరి, గొంతి సుధాకర్ రెడ్డి, వెంకటేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయురాలు కొంకలా గీత రెడ్డి, సంపంగి సదయ్య నాగరాజు, రాజులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

### ఆదివాసీల కోసం
## ఉద్యమించిన నేత జైపాల్ సింగ్ ముండా



**మంగపేట, జనవరి 03 ( నినాదం న్యూస్ ) :** తన జీవితాంతం ఆదివాసీల కోసం ఉద్యమించిన మహా నేత జైపాల్ సింగ్ ముండా అని మన్యసీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ ) రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసీ ప్రజా సంఘాల మంగపేట మండల కమిటీ సలహాదారు గొప్ప వీరయ్య అన్నారు. జైపాల్ సింగ్ ముండా 122 వ జయంతి వేడుకలను ఆదివాసీ ప్రజా సంఘాల ( మన్యసీమ పరిరక్షణ సమితి, తుడుందెబ్బ, ఆదివాసీ సేన ) ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో జైపాల్ సింగ్ ముండా విగ్రహ ప్రతిష్ట ప్రతిపాదిత స్థలంలో ఘనంగా నిర్వహించారు. జైపాల్ సింగ్ ముండా జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, జైపాల్ సింగ్ ముండా చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు నల్లెబోయిన లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మన్యసీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ ) రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసీ ప్రజా సంఘాల మంగపేట మండల కమిటీ సలహాదారు గొప్ప వీరయ్య మాట్లాడుతూ జైపాల్ సింగ్ ముండా భారత రాజ్యాంగంలోని 5వ,6వ షెడ్యూలు రచించిన రాజ్యాంగ నిర్మాత అని, ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన మహా నాయకుడు అన్నారు. నేడు ఆదివాసీలు అనుభవిస్తున్న హక్కులు జైపాల్ సింగ్ ముండా రచించిన 5వ,6వ షెడ్యూలు పుణ్యమేనని అన్నారు. అలాంటి మహనీయుడిని ప్రతీ ఆదివాసీ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు గొప్ప వీరయ్య, మాజీ జడ్పీటీసీ గుమ్మడి సోమయ్య,అయ్యోరి యానయ్య, తోలెం నర్సింహా రావు, పోలెబోయిన ఆదినారాయణ, తాటి నాగరాజు, పూనెం రాములు, కొమరం రవి, అన్నెబోయిన సమ్మయ్య, మద్దెల అంజయ్య, జబ్బ రవి, పోదేం నాగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, వెంకటేశ్వర్లు, భగవాన్ రెడ్డి, పూజారి సురేందర్ బాబు, గుగ్గిల్ల సురేష్,రాజమల్ల సుకుమార్, ఎంపెల్లి మల్లేష్, ఆదివాసీ నాయకులు కబ్బాక లక్ష్మణ్, మారబోయిన గోవర్ధన్, తోలెం సుధాకర్, కుర్సం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**మహాముత్తారం, జనవరి 3(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి మాట్లాడుతూ సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కొరకు బ్రాహ్మణ మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజ కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆదిపత్య వర్గాలను ధిక్కరించిన ధైర్యశీలి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. పురాతన కట్టుబాట్లను, సాంప్రదాయాలను నేటి ఆధునిక సమాజంలో పునరుద్ధరించాలనే మనువాదపు విధానాలను వ్యతిరేకిస్తూ బడుగు బలహీన వర్గాలు, మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు అడుగులు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ స్కూల్ హెచ్ఎం వి. రామచంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు వి. సౌజన్య , కె విరోనిక, జి రవళి, సిహెచ్ లక్ష్మి ,డి మౌనిక, రామన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి



**మంగపేట, జనవరి 03 ( నినాదం న్యూస్ ) :** మహనీయుల జీవితాలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంఆర్పీ ఎస్ నాయకులు గుగ్గిళ్ళ సురేష్ అన్నారు. జైపాల్ సింగ్ ముండా 122 వ జయంతి వేడుకలను ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మంగపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుగ్గిళ్ళ సురేష్ జైపాల్ సింగ్ ముండా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ సురేష్ మాట్లాడుతూ జైపాల్ సింగ్ ముండా,కొమురం భీమ్, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రాం తదితర మహనీయుల ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## గౌడ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లా గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మల్లంపల్లి మండల సాధన సమితి సమావేశంలో భాగంగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సాదన సమితి నాయకులు మాట్లాడుతూ ప్రాంతాల అభివృద్ధికి యువత సేవలు ఎంతో దోహదపడుతుందని అన్నారు. శ్రీకాంత్ గౌడ్ సేవలు జిల్లా వ్యాప్తంగా విస్తృతం కావాలని ఆకాంక్షించారు. కులాల వారిగా అభివృద్ధి చెంది, కులవృత్తులలో ఉన్న సమస్యల పరిష్కారానికి శ్రీకాంత్ లాంటి నాయకులు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ప్రాంతాల వారీగా కులాలను, కుల వృత్తులను కాపాడుకుంటూ ప్రాంతీయ అభివృద్ధికి యువత ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనపాకల దిలీప్ ,మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల అనిల్ రెడ్డి, నాయకులు కానుగంటి సతీష్ , బక్కి నాగరాజు, కుక్కల సంపత్, మేరుగు రాజు , కుడుతాల శ్రీకాంత్, కందగట్ల ప్రదీప్, ఎండి హైమద్ పాషా, నాయకుల రాజశేఖర్, మల్లంపల్లి సీనియర్ నాయకులు ల్యాద లక్ష్మణ్, మహమ్మద్ మోసిన్ పాల్గొన్నారు.

# డివిజన్‌లో ఘనంగా సావిత్రి బాయి పూలే 194వ జయంతి



**నర్సంపేట, జనవరి 3(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే 194 జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంతో డివిజన్ లో పాఠశాలలు, కళాశాలలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణం లోని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, సొల్తీ రవి, గండు రవి గౌడ్, సాంబయ్య గౌడ్, మధు గౌడ్ మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మోకుదెబ్బ ఆధ్వర్యంలో...**
భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి జ్యోతిబాయి పూలే అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. మొదట సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ దేశాభివృద్ధి జరగాలంటే అక్షరాస్యతతోనే సాధ్యమని అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత సావిత్రి బాయే నన్నారు. పెళ్ళికి ముందు నిరక్షరాస్యులైన సావిత్రి బాయి భర్త జ్యోతి బాపులే తో కలిసి కులం, మతం అనే తేడా లేకుండా అన్ని కులాల మహిళలకు విద్యా బోధన చేశారన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాల్ని, మూఢ నమ్మకాల్ని ఎలా వ్యతిరేకించాలో మహిళల్ని చైతన్య పరిచిన దీశాలి అన్నారు. సావిత్రి బాయి పూలే కృషి ఫలితంగా ప్రస్తుత సమాజంలో మహిళా అభ్యున్నతి, అభివృద్ధి పొందిందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. పూణే ప్రభుత్వం సావిత్రి బాయి పేరిట ఒక పోస్టల్ స్టాంప్, విశ్వ విద్యాలయానికి ఆమె పేరు పెట్టడం, ఆమె జన్మదినమైన జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సావిత్రి బాయి పూలే బాటలో ప్రతి ఒక్కరు నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్,గండు రవి గౌడ్, సొల్తీ రవి గౌడ్, నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, గుంటి ప్రకాష్,గడ్డం శ్రీనివాస్,సొల్తీ మధు గౌడ్,మనోహర్ గౌడ్,నాగరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సాధికారిక సమితి ఆధ్వర్యంలో...**
నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర నాయకులు చింత కింది కుమారస్వామి, పంజాల రమేష్ గౌడ్, రమేష్, రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో
## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

- ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధన్ చారి



**డోర్నకల్ /మరిపెడ జనవరి 03(నినాదం న్యూస్ ):** చదువుల తల్లి,భారతీయ సంఘ సంస్కర్త,తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలను టి. ఎస్.యు.టి. ఎఫ్ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించినారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే ఆనాటి శ్రమ ఫలితం గానే,ఈనాడు మహళాలోకం అన్ని రంగాలలో ముందున్నారని నేటి మహళా లోకం సావిత్రి భాయి కి ఎంతగానో ఋణపడి ఉందని,ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని, వారు శూద్రుల,అస్పృశ్యుల, మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి అని,భర్త మహాత్మా జ్యోతి రావ్ పూలే అడుగు జాడలలో నడచి బాలికల కోసం తోలి పాఠశాలను పూణె లో ప్రారంభించి బాలిక విద్య ను ఎంతగానో ప్రోత్సాహించారన్నారు.ఆ నాటి సమాజం ఆమెపై ఎన్నో భౌతిక దాడులకు పాల్పడినప్పటికి భయపడక,ఎంతో సాహసంతో ఉద్యమాలను నడిపి అందరికి ఆదర్శనీయులయారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జన్మ దినం ను లిమహిళా ఉపాధ్యాయ దినోత్సవంలిప్రకటించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బామ్ సెప్ రాష్ట్ర) భాధ్యులు బాణోతు సోమ్లా నాయక్,పాఠశాల ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ,గుండెపుడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ యు.టి. ఎఫ్ మరిపెడ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గుగులోత్ లింగానాయక్,చెరుకుపల్లి ప్రభాకర్ లు,భాధ్యులు మంగు,లాల్ చంద్, దేవ్లా,రంజిత్ కుమార్,నరేంద్ర ఉపాధ్యాయినిలు సుభాషిణి,భారతి,కుసుమలత ,నీల, త్రివేణి, స్పందన,వసంతకుమారి,రాధ విద్యార్థినీ విద్యార్థులు పాల్గోన్నారు.

### గోక లీలావతి ముగ్గుల పోటీల
## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**నర్సంపేట, జనవరి 3(నినాదం న్యూస్):** గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీల పోస్టర్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ గోక లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు, స్వప్న దంపతుల సమక్షంలో ముగ్గుల పోటీల పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీలు అనేవి మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తా యాన్నారు. నర్సంపేట పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గత పది సంవత్సరాలుగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 2025 ముగ్గుల పోటీల్లో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను మన నియోజకవర్గ పరిధిలో గత పదేళ్లుగా నిర్వహిస్తున్న గోక లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు, స్వప్న, దంపతులను గోక లీలావతి ట్రస్ట్ అధ్యక్షులు గోక రామస్వామి ల ను ఎమ్మెల్యే మాధవరెడ్డి అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఎనలేని కృషి చేస్తున్న ఎల్టా



**డోర్నకల్ /మరిపెడ జనవరి 03(నినాదం న్యూస్ ):** మరిపెడ హైస్కూల్లో ఎల్టా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బయగాని రామ్మోహన్ మరియు మరిపెడ మండల కన్వీనర్ మంగు ఆధ్వర్యంలో తెలంగాణ ఇంగ్లీషు ఒలంపియాడ్ మరియు ఎలెక్యూషన్ మండల స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం జరిగింది. ముందుగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత ఎల్టా ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ పోటీలలో స్ట్రీమ్ వన్ విభాగం నుండి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలో గుండెపుడి హై స్కూల్ నుండి జి. మాలాశ్రీ ప్రథమ స్థానం, సిహెచ్. వైష్ణవి ద్వితీయ స్థానం పొందారు. ఎలక్యుషన్లో మరిపెడ హైస్కూల్ నుండి బి. సంజన ప్రథమ స్థానం,గుండెపుడి హై స్కూల్ నుండి లిఖిత ద్వితీయ స్థానం సాధించారు. స్ట్రీమ్ టు విభాగం ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షలో మోడల్ స్కూల్ కు చెందిన జి. ఆకాష్ ప్రథమ స్థానం, సుస్మిత ద్వితీయ స్థానం పొందారు. అలాగే ఎలక్యూషన్ పోటీలో మోడల్ స్కూల్ కు చెందిన పూర్ణ శ్రీ ప్రథమ స్థానం,శశిధర్ ద్వితీయ స్థానం సాధించారు. సాయంకాలం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎల్టా ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు పోటీలలో పాల్గొనడమే విజయంగా భావించాలని ఆ విధంగా పాల్గొనడం ద్వారా తర్వాత అనుభవంతో మేధాశక్తి మెరుగుపడే అవకాశాలు ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు ముఖ్య అతిథి చేతులమీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల,నెహ్రూ,మా రెడ్డి, లింగ నాయక్,నందిగామ జనార్దన్ చారి, మల్లన్న, ప్రవీణ్, న్యాయ నిర్ణేతగా శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే లక్ష్యసాధన సులభం



**మహాముత్తారం, జనవరి 3(నినాదం న్యూస్):** ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, కష్టపడి చదివితే లక్ష్యసాధన సులభమవుతుందని ములుగుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం పాశం సంజీవరెడ్డి అన్నారు. సూర్య కిరణ్ వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. స్త్రీ విద్య వ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎనలేనివని ప్రతి బాలిక చదువుకొని విద్యావంతులు కావాలన్నారు. సూర్య కిరణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలకు గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు క్రీడా దుస్తులతో పాటు విజ్ఞాన విహారయాత్ర కి తీసుకు వెళ్ళడంతో పాటు విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సూర్యకిరన్ సొసైటీ భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల పిల్లలకు సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. సూర్యకిరన్ వెల్ఫేరు సొసైటీ అధ్యక్షులు తూడి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థులు ప్రాథమిక దశ నుండే కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు,పాఠశాలకు సమాజానికి తగిన పేరు తేవాలని తెలిపారు. భవిష్యత్తులో ములుగుపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అన్నివేళలా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్య కిరణ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. సూర్య కిరణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చంద్రమౌళి, చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి,పెనుకల యాదగిరి, డి. సుధాకర్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయిపూలే
## మహిళలకు ఆదర్శం




**నూతనకల్ జనవరి 3(నినాదం న్యూస్):** భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరి ఆదర్శమని మండల కేంద్రంలోని సావిత్రిబాయిపూలే జయంతి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..చదువు ప్రాధాన్యాన్ని వివరించిన గొప్ప సంఘసేవకురాలు మహిళల హక్కుల కోసం వందేళ్ళ క్రితమే పోరాడిన తొలి తరం మహిళా ఉపాధ్యాయురాలని మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దరిపెల్లి వీరన్న, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, యువజన అధ్యక్షుడు పశువుల అశోక్ యాదవ్, కిరణ్, అశోక్ రెడ్డి, వాసుదేవరెడ్డి, చంద్రారెడ్డి, బద్రి, తదితర నాయకులు పాల్గొన్నారు.

### పేదల పాలిట పెన్నిధి
## ముఖ్యమంత్రి సహాయ నిధి
### -ఎమ్మెల్యే, బాలు నాయక్



**చింతపల్లి, జనవరి 3 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట పెన్నిది గా తోడ్పడుతుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ లోని క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు సంబందించిన 149 మంది బాధితులకు మంజూరైన 2,53, 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ప్రధానంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసంతో పాటు అత్యవసర సమయాలలో ఆర్థిక సహాయం అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధినిసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు జాని యాదవ్,దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,బిక్కు నాయక్,భవాని పవన్ కుమార్, మాజి జడ్పీటీసీలు బుచ్చి లచ్చీరామ్ నాయక్,బాలు నాయక్ పాల్గొన్నారు.

### సమాజ నిర్మాణ
## బాధ్యత ఉపాధ్యాయులదే
### -ఎంఈవో రాములు నాయక్



**నూతనకల్ జనవరి 3(నినాదం న్యూస్):** ఈ రోజు నూతనకల్లు మండల కేంద్రంలో డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని ఎంఈఓ రాములు నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కాట్ల రవికుమార్ ఆవిష్కరించారు. అనం తరం ఎంఈఓ మాట్లా దుతూ ఉత్తమ సమాజ నిర్మాణ బాధ్యత ఉపాధ్యాయులదేనని విద్యార్థులను ఉన్నత స్థితికి చేర్చడంతో పాటు ఆధునిక సమాజ నిర్మాణంలో వారు కీలకంగా మారేందుకు ఉపాధ్యాయుల శిక్షణే కీలకం కావాలన్నారు. సమాజంలో డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి ఎంతో గుర్తింపు ఉన్నదని ఆ గుర్తింపును కాపా దుతూ ఉన్నారని ఇంకా ముందు కూడా కొనసాగించాలని కోరారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్):** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి పాల్గొని మాట్లాడుతూ భారతీయ సామాజిక వ్యవస్థలో స్త్రీలు ఇంటి నుండి బయటకు రాకుండా వంటగదికి మాత్రమే పరిమితం చేసిన రోజులలో ఆ వ్యవస్థను ఎదురించి తన భర్త మహాత్మ జ్యోతిభాపూలే సహకారంతో చదువు నేర్చుకొని భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా మారారు. ఈ సామాజిక వ్యవస్థలో బాలికలకు చదువు నేర్పే క్రమంలో ఎన్నో అవమానలకు ఎదురు నిలబడి ఎంతో మంది మహిళల జీవితాల్లో అజ్ఞానాన్ని తొలగించి అక్షర వెలుగులు నింపిన మహనీయురాలు అని పేర్కొన్నారు. భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అలాంటి మహనీయురాలి వారసత్వాన్ని కొనసాగిస్తూ మహిళలపై జరుగుతున్న దాడులకు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిమ్రాన్, మంజు, రాధా, కళ్యాణి లావణ్య, స్వాతి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**మహేశ్వరం, జనవరి 3 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్), మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి లు అభిమానులు పెద్దలు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు

## భారతదేశం మొదటి పంతులమ్మ సావిత్రి బాయి



**కొడంగల్, జనవరి 3 (నినాదం న్యూస్):** సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాసంఘాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బిసిసేన వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డా"వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణంరాజు, లు మాట్లాడుతూ సావిత్రి బాయి గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు, చదువుతోనే మహిళల బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయనీ, స్వేచ్ఛ, స్వతంత్రం అందుతాయనీ, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భావించి తన భర్త సహకారంతో పాఠశాలలు నెలకొల్పి, మొట్టమొదట మహిళలకు చదువు అందించిన దార్శనికురాలు అని కొనియాడారు. నేడు మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్గిందంటే ఆనాడు సావిత్రి బాయిపూలే సేవలు కారణమన్నారు.

**ఆర్ఎస్‌యు ఆధ్వర్యంలో..**

విబిఆర్ కంప్యూటర్ సెంటర్లో రెవల్యూషనరీ విద్యార్థి యూనియన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్డె భీమరాజు మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివని కొనియాడారు. ఈకార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**అల్వాల్, జనవరి 3 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్‌లోని సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. సావిత్రీబాయి పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సావిత్రిబాయి పూలే పూలే గురించి మాట్లాడారు. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేసి, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. స్త్రీ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతూ చదువు ఒక్కటే మరియు దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలని ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయ్ ఫులే. అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్, రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన శేఖర్ యాదవ్



**శంషాబాద్, జనవరి 3 (నినాదం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన నివాసంలో కలిసిన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరకాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా రాష్ట్ర పురోభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఉన్నతమైన విజన్ తో పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజాపాలనకు మద్దతు నివ్వాలని పిలుపునిచ్చారు.

# వసతిగృహాల్లో మరమ్మతు పనులు వేగవంతం చేయాలి

**● వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**కొడంగల్, జనవరి 3 (నినాదం న్యూస్):** మండలంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాలను, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రిని, నిల్వ ఉన్న బియ్యం బస్తాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించి త్రాగు నీరును ఇవ్వాలని సూచించారు. వసతి గృహాలకు కూడా హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్స్ ను సరఫరా చేయాలని ఎంఈఓ కు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలు మరమ్మత్తు పనులు చేయించేందుకు కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతిగృహం పరిసరాలలో నిలిచిపోయిన మురుగు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. వసతి గృహాలకు నాణ్యమైన కలర్ తో కూడిన పెయింటింగ్ వేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంబడి తహసిల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఏఇ రాకేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భీమరాజ్, వసతి గృహాల సంక్షేమ అధికారులు వరలక్ష్మి, నారాయణ, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి ఉన్నారు.

## చారకొండ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..





**మహేశ్వరం, జనవరి 3 (నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ రాష్ట్రంలోనే చారకొండ మండలాన్ని ఆదర్శంగా తీర్చుదిద్దుతానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం నూకల చింత వాడక తండా గ్రామ పరిధిలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వను ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పరిశీలించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద చారకొండ మండలం నూకల చింత వాడిక తండా గ్రామ రైతుల భూములలో కాలువ అలైన్మెంట్ తో నష్టపోతున్న రైతుకు నేనున్నానని భరోసా ఇస్తూ మనోధైర్యం కల్పించారు. ఇరిగేషన్ శాఖ డీఈ, ఏఈ లతో కాల్వ నిర్మాణ పనులను పనుల దగ్గర నుండి సంబంధిత శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈ కాల్వ ద్వారా నష్టపోతున్న రైతులకు అలైన్మెంట్ వేరే ప్రభుత్వ భూముల నుండి కాల్వ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వ రైతుల పొలాల నుండి వెళ్తున్నందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలైన్మెంట్ ను మార్చుకై స్థానిక రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి అలైన్మెంట్ మార్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం దొంతల గుట్ట తండా కు వెళ్లే రోడ్డు బాగు చేయాలని రామావత్ సాయికుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఈనెల 8న కాంట్రాక్టర్‌తో మాట్లాడుతానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు కార్యకర్తలు గ్రామ రైతులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### లింగ వివక్ష, కుల అసమానతలపై

## సావిత్రిబాయి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం





**● శ్రీ ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**

**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్):** స్త్రీలు, బాలికా విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్లో పాఠశాల చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి సొంటి రెడ్డి పున్నారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పులే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై సావిత్రీబాయి పులే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. సావిత్రీబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతానికిపైగా మహిళా ఉపాధ్యాయులే ఉండడంతో వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సావిత్రీబాయి జయంతి సందర్భంగా. శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్లో పాఠశాల ఛైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి తమ పాఠశాల లో పనిచేయుచున్న మహిళా ఉపాధ్యాయులను ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు





**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్)** నూతన సంవత్సరం సందర్భంగా శంభీపూర్ ఎమ్మెల్సీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శంభీపూర్ రాజు సైతం శుభాకాంక్షలు తెలియచేస్తూ, 2025 ప్రజలకు ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు, సంపద, సమృద్ధి కలగాలని శంభీపూర్ రాజు ఆకాంక్షించారు.

## ఘనంగా కమలాకర్ జన్మదిన వేడుకలు





**● వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజుల రామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కమలాకర్ జన్మదిన వేడుకలు వారి నివాసంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు పార్టీ ముఖ్య నేతలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అడ్వకేట్ కమలాకర్ తో కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి సేవలు అభినందనీయం

**● కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్):** సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చింతల్ 128 డివిజన్ శ్రీనివాస్ నగర్ లో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్ని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, కవయిత్రి అని కొనియాడారు. మహారాష్ట్రలో జ్యోతి బా పూలేతో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా౹౹ అవిజె జేమ్స్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మీర్జా సుల్తాన్ ఫలారుద్దీన్, దొర అరుణ్, హన్మంతు, అంబదాస్, గురుమూర్తి , లాల్ మహమ్మద్, సరిత, కుమారి, నాగమణి, ధనలక్ష్మి, అశ్విని పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నార్ల సురేష్



**అల్వాల్, జనవరి 3 (నినాదం న్యూస్):** నార్ల సురేష్ సేవాసమితి అధ్యక్షుడు నార్ల సురేష్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సురేష్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ కి అభినందించారు. నార్ల సురేష్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సర సందర్భంగా నూతన ఉత్సాహంతో నాయకులం కార్యకర్తలం అందరం కలిసి మన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్న చేయుచున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు అత్యున్నత సేవా అరుంధతి ఆస్పటల్ ఉచిత సేవలను ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతంగా చేసే దిశగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సరిత రమేష్, సులోచన. శ్రీనివాస్, శారద , వంశీ బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి, జనవరి 3 (నినాదం న్యూస్):** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని (2025) పురస్కరించుకుని మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని, సంతోషం, సంపద, ఆరోగ్యం, గౌరవం, శాంతి ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, కటకం రాము, నారాయణ, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పనుల పరిశీలన



**అల్వాల్, జనవరి 3 (నినాదం న్యూస్)** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో మచ్చ బొల్లారం డివిజన్‌లోని మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని మోతులకుంట చెరువు సమీపంలోని హిందూ శ్మశానవాటికను డంపింగ్ యార్డుగా మార్చి, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చెత్తను రోజూ ప్రాసెస్ చేసి తరలించెల తీసుకున్న చర్యలపై ప్రాంతాన్ని సందర్శించి టిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, సురేందర్ రెడ్డి ఢిల్లీ పరమేష్, పవన్, ప్రశాంత్ రెడ్డి, శోభన్ బాబు, రమేష్, సతీష్, పులి రాజేందర్, దేవేందర్, జాక్ పాల్గొన్నారు.

# సీఆర్టీలకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా కృషి

- సీఆర్టీలకు 20 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ను అందించాలి
- సీఆర్టీల అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాల్ని అందించేలా కృషి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ సిఆర్టి సంఘం ఆధ్వర్యంలో ఉట్నూర్ లో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని తమ పూర్తి మద్దతును ప్రకటించిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. సిఆర్టి ల సర్వీసులను క్రమబద్ధీకరించాలి, ప్రతి నెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా కృషి చేస్తానని అన్నారు. మహిళ సిఆర్టి లకు వేతనం వేతనంతో కూడిన 120 రోజుల ప్రసూతి సెలవులను వర్తింపచేయాలి ప్రమాదాల బారిన పడి ప్రణాళిక కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలి. సిఆర్టీ లకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి 61 సంవత్సరాలు నిండిన సిఆర్టి లకు 20 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ను అందించాలి కోరారు.
సిఆర్టి ల అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాల్ని అందించేలా కృషి చేయాలని కోరారు. మహిళా సిఆర్టి లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ ఇప్పించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ట్రస్మా అధ్యక్షులు రాజేశ్వర్ రావు ,ఎండి షబ్బీర్, ఎండి రైస్డి, అదిలాబాద్ ట్రస్మ బాధ్యులు జహంగీర్ ,పటాస్కర్, అమీరుద్దీన్, ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం

- ఘనంగా సావిబ్రాయి పూలే జయంతి వేడుకలు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి3 (నినాదం న్యూస్) :** నగరంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.రేకుర్తి లోని శాతవాహన యూనివర్సిటీ ముందుగల జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన సావిత్రీబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే సామాజిక విప్లవకారిని అని బాల్యవివాహాలకు,మూఢ నమ్మకాలకు,సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ధీరవనిత అని కొనియాడారు.సావిత్రీబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్,నాగి అశోక్,అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్,జక్కుల మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఊరడి లత,రజితా రెడ్డి,మహాలక్ష్మి, స్వప్న, మమత,శరణ్య, దుర్గం శ్రీనివాస్,దుర్గం సుధీర్,లక్ష్మీరా జం,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు సావిత్రి బాయ్ పూలే ఫోటోకు పూల మాలతో సత్కారం చేసి పూలే ని ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలు విద్యార్థి దశ నుండే ధైర్యముగా ఉండి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ప్రయత్నం చేసి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఈ సందర్భముగా తెలిపారు. ఇట్టి కార్య క్రమంలో కళాశాల మహిళా అధ్యాపకులు సుగుణ, రేణుకా, శైలజ, సుహాసిని, రజిత,రజనీ, జ్యోతి, వనమాల, అధ్యాప కులు, విద్యార్థిని-విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్‌ను పరిశీలించిన జిల్లా ఉప వైద్యాధికారి

- అనుమతులేని హాస్పిటల్స్ పై కఠిన చర్యలు తీసుకుంటాం
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు



**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు శుక్రవారం పరిశీలించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న లలిత డెంటల్, బిట్లాస్ డెంటల్, మమత డెంటల్, పి ఆర్ కె డెంటల్, దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను పరిశీలించడం జరిగింది . పరిశీలన లో భాగంగా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అనుమతి పత్రాలను వార్డులను మరియు పేషెంట్స్ కు అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయో పరిశీలించారు. పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్



**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవం హుజురాబాద్ లోని జ్యోతిరావు పూలే చౌరస్తా దగ్గర జ్యోతిరావు పూలే జయంతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా నాయకులందరూ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాటి భారత దేశంలో ఉన్న సామాజిక రుగ్మతలను ఎదిరించి మహిళలకు విద్యా అవకాశాలు లేని రోజుల్లో సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకొని అణగారిన పేద వర్గాల బాల బాలికలకు విద్యను అందించారు, పూలే దంపతులు బాలికల కోసం విద్యాలయాలు, వృద్ధుల కోసం ఆశ్రమాలు నిర్మించి నేటి మహిళ లోకానికి ఆదర్శనీయంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు, మహిళలు చదువు ద్వారానే చైతన్యవంతులు అవుతారని తద్వారా కుటుంబం మరి సమాజం అభివృద్ధి చెందుతుందని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగ గా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం లో 15 మంది మహిళా ఉపాధ్యాయులను, రాష్ట్ర ,జాతీయ క్రీడల్లో మెడల్స్ సాధించిన బాలికలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల హెడ్ మాస్టర్ బొరగాల తిరుమల, హుజురాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్, వేముల పుష్పలత, సొల్లు సునీత, సొల్లు బాబు, చందుపట్ల జనార్దన్, కాజీపేట శ్రీనివాస్, ఎర్రబొజ్జు నారాయణ, సందేల వెంకన్న, వేల్పుల రత్నం, చందు, ఖలిక్ హుస్సేన్, రుద్రారపు రామచంద్రం, ఇమ్రాన్ , తిప్పారపు సంపత్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, జమదగ్ని, పాక సతీష్, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, తునికి వసంత్ , బొద్దు ఐలయ్య, మార్థ రవీందర్ , అరికిళ్ల ఐలయ్య, రేణిగుంట సందీప్ మరియు పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించడి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.ప్రసన్న హరిక్రిష్ణ
- అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్)



**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్) :** శాతవాహన యూనివర్సిటీ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ తో ముఖాముఖి పట్టణం లోని ఎస్ఆర్ విద్యా సంస్థల పాఠశాలల, కళాశాలల యాజమాన్యం స్టాఫ్ ను కలిసి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించడం వంటి అతి ముఖ్యమైన విషయాల ఆవశ్యకత ను ప్రస్తావించారు, గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం లో ముందు వుంటానని తెలియజేయడం జరిగింది. సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ..మహిళా ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను ప్రశంసించారు.మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడి గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్,స్టాఫ్ ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పున్నం సరళ చూపు సజీవం

- నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగులు



**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** పున్నం సరళ చూపు సజీవ, నేత్రదానం చేసి ఇద్దరి అందుల జీవితాల్లో వెలుగులు నింపారు.వివరాలు ఇలా ఉన్నాయి.. జమ్మికుంట పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన పున్నం సరళ (62) శుక్రవారం ఉదయం 8-00గంటలకు గుండెపోటుతో మృతిచెందగా యోగా మిత్రుడు చిటికేసి శివానందయ్య సమాచారం మేరకు ఉప్పుల మహేందర్ రెడ్డి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కల్వల దీప్తి కిషన్ రెడ్డి, యోగ గురువు నరహరి, నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పించగా ,కుటుంబసభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్ వి పి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంకు కు పంపించారు.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త పున్నం రామ్ రెడ్డి, కూతురు మంద పద్మ అల్లుడు ప్రవీణ్ రెడ్డి, కుమారుడు అనిల్ కుమార్ సహకరించిన ఉప్పుల మహేందర్ రెడ్డి వంగల రమేష్ , గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్ చిటికేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్, కల్వల దీప్తి కిషన్ రెడ్డి బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## గార్డియన్ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి


- మహిళా విద్య కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమయి
- ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు నేటి మహిళలకు సావిత్రిబాయి ఆదర్శం
- గార్డియాన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్



**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** మహిళా చదువు ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని వంద సంవత్సరాల క్రితమే విద్య యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించి, జీవితాంతం అందుకోసం కృషి చేసిన మహనీయురాలు స్ఫూర్తి ప్రదాత సావిత్రిభాయి పూలే అని అటువంటి మహనీయురాలి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న స్త్రీ మూర్తులను పూలమాలలతో సన్మానించి సావిత్రిబాయి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ, **సావిత్రి బాయి స్ఫూర్తితో..** ఆడపిల్లను చదవనిద్దాం.. ఎదగనిద్దాం అని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ఆమె జయంతి సందర్భంగా అధికారికంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రకటించడం మహిళలకే గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు పానుగంటి సౌజన్య, స్వప్న, మమత, శ్రీలత, అలేఖ్య పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ మూడవ ప్లాట్ ఫామ్‌కు ఫుట్‌పాత్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

- అధికారులకు వినతి పత్రం ఇచ్చిన రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్



**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** జమ్మికుంటలో నూతనంగా ఏర్పాటు చేయబడిన రైల్వే లైన్ పై ఫుట్ ఫాత్ బ్రిడ్జ్ సౌకర్యం లేనందున జమ్మికుంట పరిసర ప్రాంతాల నుండి వచ్చే 50 గ్రామాల ప్రయాణికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మూడవ లైన్ వైపు వెళ్లడానికి ఫుట్ పాత్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం ఆయన రైల్వే అధికారికి వినతి పత్రం అందించి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద రైల్వే స్టేషన్ గా పేరు పొందిన జమ్మికుంటలో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అవసరం ఉందని అంతేకాకుండా లిఫ్ట్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రతినిత్యం జమ్మికుంటకు వివిధ గ్రామాల నుండి వివిధ మండలాల నుండి వేలాదిగా ప్రజలు వ్యాపార నిమిత్తం వస్తారని ముఖ్యంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు జమ్మికుంటకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఆయన అన్నారు. రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రయాణికులు సైతం రైలు పట్టాలు దాటుతూ ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డ ఘటనలు గతంలో ఉన్నాయని ఇంత ప్రమాదకరమైన ఈ సమస్య పరిష్కారానికై రామగుండం దక్షిణ మధ్య రైల్వే ఏడిఈఎన్ అధికారికి రైల్వే బోర్డు మెంబర్ అనుమాస శ్రీనివాస్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడం శ్రీనివాస్, ఎలుగూరి రమేష్, ఉన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్) :** మన రాష్ట్రంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవించే విధంగా సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కోదాడ శివరాజ్ అన్నారు ఈరోజు కరీంనగర్ పట్టణ స్థానిక రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో. మహాశ్రీ సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి.నివాళులు అర్పించి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ, సమాజంలో అందరికీ చదువు అవసరమని చదువు చెప్పి మహిళల కోసం,సామాజిక న్యాయం కోసం. సావిత్రిబాయి పూలే చేసిన పోరాటాలు వల్లనే ఈరోజు మహిళలకు. స్వేచ్ఛ సమానత్వం వచ్చిందని. మహిళలు స్వచ్ఛంగా స్వతంత్రంగా మహిళలు ఉంటున్నారంటే సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం వల్లనే మహిళలకు స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. ఇందులో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడున సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను మహిళా ఉపాధ్యాయ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం చాలా సంతోషమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) ప్రజల కోసం, మహిళా హక్కుల కోసం, పోరాటం చేస్తుందని సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో పార్టీ పనిచేస్తుందని ఆమె ఆశయాల కోసం,పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పెండ్యాల అంజయ్య.,అనసూరి వెంకన్న., కనుకం రామకృష్ణ.,ఎస్.గంగయ్య, మహేష్., రాహుల్, లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- మంథనిలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం




**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్) :** ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తానని కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శుక్రవారం మంథని మండల కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు...రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీమెజారిటీ తో గెలిపించాలని కోరారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, , పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని. విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని.. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు.. రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు .. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి.. తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు... రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకిలైబ్రరీ లకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..పోటీ పరీక్షల ఆశావాహులకు విఎన్ఆర్ ఫౌండేషన్ చేయూతను ఇస్తుందని గుర్తు చేశారు..
కరీంనగర్ జిల్లా కేంద్రం లోని టీఎన్జిఓ ఫంక్షన్ హాల్ లో నెల రోజుల పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను అందజేసినట్లు వెల్లడించారు ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, బకాయిలను విడుదల చేయాలి

- బీసీ సంక్షేమశాఖలో అవినీతిని అరికట్టాలి
- 5వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి
- ఆది మల్లేశం పటేల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు
- బీసీ సంక్షేమ సంఘం



**కరీంనగర్, జనవరి3 (నినాదం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని జిల్లా బిసి సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు ఆదిమల్లేశం, నర్సింగోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,జిల్లావ్యాప్తంగా 171 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయి. వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థుల చదువులు కొనసాగేలా చొరవ చూపాలని కోరారు.ఒకవైపు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకువస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు పెనుభారంగా మారింది. అప్పులుచేసి ఫీజులు కట్టే పరిస్థితి నెలకొంది.,కావున వెంటనే పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బిసి యువజన సంఘము జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్,మహిళా విభాగం అధ్యక్షులు గుంటి స్వరూప రాణి, శ్యాం పట్టణ యువజన సంఘము అధ్యక్షులు అనుమాన నితిన్ కుమార్, ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు బాగు చేయాలని రోడ్డుపై కాలనీ వాసుల నిరసన

- ఒకవైపు అద్వాన్న రోడ్డు మరోవైపు లక్క పురుగులు
- జమ్మికుంట మారుతి నగర్‌లో ఘటన

**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మారుతినగర్ లో రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో లారీ ల ద్వారా వచ్చే దుమ్ము తో ఇబ్బందులు పడుతున్నామంటూ లారి లను ఆపి కాలని వాసులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారంజమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన ఆ కాలనీ పరిస్థితి మాత్రం మారడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం జరిగా లేకపోవడంతో గోదాము లకు వచ్చే లారీ లతో దుమ్ము ధూళి మొత్తం ఇండ్ల లోకి వచ్చి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసులు లారీలను అడ్డుకున్నారు.
రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అయినప్పటికీ అధికారుల్లో చలనం రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు పోతే తప్ప స్పందించే పరిస్థితి లేదని వెంటనే అధికారులు పాలకులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే మాదిరిగా జరిగిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు . దీంతోపాటు లక్క పురుగుతో ఇబ్బందులు పడుతూ ఏళ్లు గడిచిన పరిష్కారం కావట్లేదు అని వార్డు ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే మారుతి నగర్ లో రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను కూడా సరి చేయాలని కోరారు.



అవని



## రాత్రి భోజనం అనంతరం ఇలా చేయండి

# జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది



రోజూ మనం పాటించే అలవాట్లు, తీసుకునే ఆహారంపైనే మన ఆరోగ్యం ఆధార పడి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే మన శరీరరం ఆరోగ్యంగా ఉండాలంటే మనం మంచి అలవాట్లను పాటించాలి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. కానీ ప్రస్తుతం చాలా మంది ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా జంక్ ఫుడ్‌కు అలవాటు పడి అతిగా తినేస్తున్నారు. సమయానికి భోజనం చేయడం లేదు. రాత్రి కూడా ఆలస్యంగా భోజనం చేసి ఆలస్యంగానే నిద్రిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. అధికంగా బరువు పెరగడానికి కారణం అవుతోంది. అలాగే ఇలాంటి అలవాట్ల వల్ల చాలా మందికి డయాబెటిస్ కూడా వస్తోంది. అయితే రాత్రిపూట కొన్ని అలవాట్లను పాటించడం వల్ల జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే వ్యాధులు రాకుండా ఉంటాయి. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ప్రొ బయోటిక్స్..**
రాత్రి పూట భోజనం చేసిన అనంతరం లేదా భోజనం చివర్లో ప్రొబయోటిక్ ఆహారాలను తీసుకోవాలి. పాలు, పెరుగు, మజ్జిగ ప్రొ బయోటిక్ ఆహారాల కిందకు వస్తాయి. వీటిని తీసుకుంటే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు రాకుండా చూడడంలో ప్రొ బయోటిక్ ఆహారాలు ఎంతగానో ఉపయోగపడతాయి. అలాగే రాత్రి పూట భోజనం చేసిన అనంతరం గుప్పెడు సోంపు గింజలను నోట్లో వేసుకుని నమలాలి. దీని వల్ల జీర్ణ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా అజీర్తి ఉండదు. గ్యాస్ సమస్య ఏర్పడదు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో సోంపు గింజలు ఎంతగానో ఉపయోగపడతాయి.

**వాకింగ్..**
రాత్రి భోజనం చేసిన అనంతరం 10 నుంచి 15 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేయాలి. దీని వల్ల తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అలాగే కడుపు ఉబ్బరం రాకుండా ఉంటుంది. దీంతోపాటు షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధిక బరువు తగ్గేందుకు వాకింగ్ దోహదపడుతుంది. అదేవిధంగా రాత్రి భోజనం చేసిన అనంతరం గోరు వెచ్చని నీటిని లేదా హెర్బల్ టీని సేవించాలి. అల్లం, పెప్పర్‌మింట్ లేదా కమోమిల్ టీ లను సేవించవచ్చు. దీంతో జీర్ణ వ్యవస్థ కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం రాకుండా ఉంటుంది. అలాగే షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి.

**వజ్రాసనం..**
చాలా మంది రాత్రి పూట నిద్రకు ముందు నీళ్లను తాగరు. కారణం.. రాత్రి పూట మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందని. అయితే రాత్రి నిద్రకు ముందు కచ్చితంగా ఒక గ్లాస్ నీటిని తీసుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతోపాటు రాత్రి పూట బీపీ పెరగకుండా, హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. కనుక నిద్రకు ముందు నీళ్లను తాగడం తప్పనిసరి. అదేవిధంగా రాత్రి భోజనం అనంతరం వజ్రాసనం వేయవచ్చు. ఇది భోజనం అనంతరం వేసే ఆసనం. దీని వల్ల గ్యాస్ సమస్య ఏర్పడదు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. రోజూ రాత్రి ఈ ఆసనాన్ని వేయాలి. దీంతో ఎంతో ఫలితం ఉంటుంది. ఇలా రాత్రి పూట భోజనం చేసిన అనంతరం పలు సూచనలను పాటించడం వల్ల జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీంతో బరువు పెరగకుండా చూసుకోవచ్చు.

## అలా తింటే.. అనారోగ్యమే!


నాటి అమ్మలు చందమామను చూపించి బుజ్జాయికి అన్నం తినిపించేవాళ్లు. లేదంటే, కథలు చెప్పో.. 'బూచి వస్తుందని' భయపెట్టో.. నోట్లో ముద్ద పెట్టేవాళ్లు. కానీ, నేటితరం తల్లులు మాత్రం.. స్మార్ట్‌ఫోన్‌ను చేతికిచ్చి, తాపీగా తినిపిస్తున్నారు. క్రమంగా పిల్లలు కూడా దానికే అలవాటుపడుతున్నారు. ఫోన్, టీవీ చూడనిదే.. ముద్దు ముట్టమని మారాం చేస్తున్నారు. అయితే, ఇలాంటి అలవాటు వల్ల దుష్ప్రభావాలు ఎదురవుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక అధ్యయనం ప్రకారం.. రెండేళ్లలోపు చిన్నారుల్లో 90 శాతం మంది మొబైల్ ఫోన్లను చూస్తూ ఆహారం తింటున్నారని తేలింది. ఫోన్ చూస్తూ ఆహారం తీసుకునేవాళ్లు.. ఎంత తింటున్నామన్నది గుర్తించలేరు. అయితే.. తక్కువైనా తింటారు. లేకుంటే, ఎక్కువైనా లాగించేస్తారు. తక్కువైతే పౌష్టికాహార లోపంతో బాధపడుతారు. ఎక్కువగా తింటే.. ఊబకాయం బారినపడతారు. నిర్ణీత మోతాదు కన్నా ఎక్కువ తిన్నా.. తక్కువ తిన్నా.. అజీర్ణం, గ్యాస్ సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ఇది వారి జీర్ణవ్యవస్థకూ చేటు కలిగిస్తుంది. ఇలాంటి పిల్లల ధ్యాసంతా ఫోన్‌పైనే ఉంటుంది. అసలు ఏం తింటున్నారనేది కూడా పట్టించుకోరు. ఆహారం రుచిగా ఉన్నదా లేదా? అనేది కూడా వారికి అర్థం కాదు. కొన్నిరోజులు ఇలాగే కొనసాగితే.. ఆహారం రుచిని కూడా గుర్తించలేరు. పిల్లల నోట్లో ముద్ద పెట్టినా.. దాన్ని నమలకుండానే మింగేస్తారు. ఇలాంటి అలవాటు దీర్ఘకాలంలో జీర్ణక్రియను బలహీనపరుస్తుంది. వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# మన శరీరానికి క్యాన్సర్ రాకుండా చేస్తాయి ఇవి

**- వీటిని పొందాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..!**

మన శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. మనం తీసుకునే పలు ఆహారాల్లో రకరకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మనకు అనేక రకాలుగా ఉపయోగపడతాయి. మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్‌ను యాంటీ ఆక్సిడెంట్లు నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను సైతం పటిష్టం చేస్తాయి. దీంతో తీవ్రమైన క్యాన్సర్, గుండె జబ్బులు వంటి వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. కనుక మన శరీరానికి యాంటీ ఆక్సిడెంట్ల అవసరం ఎంతగానో ఉంది. ఇక పలు ఆహారాలను తీసుకోవడం వల్ల మన శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు లభించే విధంగా చర్యలు చేపట్టవచ్చు.




**బ్లూబెర్రీలు..**
బ్లూబెర్రీలు, దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. కనుక ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ పండ్లను తినడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఈ పండ్లను మీరు రోజూ నేరుగా తినవచ్చు. లేదా జ్యూస్‌లు, సలాడ్స్, స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే అకాయ్ బెర్రీస్ అనే ఓ రకమైన బెర్రీ పండ్లలోనూ యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని 100 గ్రాముల వరకు తింటే సుమారుగా 400 నుంచి 500 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఈ పండ్లలో ఆంథోసయనిన్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి మన శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి.

**క్రాన్ బెర్రీలు..**
క్రాన్ బెర్రీలను తరచూ తీసుకోవడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఈ పండ్లలో ప్రో ఆంథోసయనైడిన్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పండ్లను 100 గ్రాముల మేర తింటే సుమారుఆ 250 నుంచి 300 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి మనల్ని రక్షిస్తాయి. ఇక యాంటీ ఆక్సిడెంట్లు లభించాలంటే రోజూ ఒక నారింజ పండును తిన్నా చాలు. ఈ పండ్లలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. 100 గ్రాముల నారింజ పండ్లను తింటే సుమారుగా 180 నుంచి 200 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. వ్యాధుల నుంచి రక్షిస్తాయి.



**చెర్రీలు..**
చెర్రీ పండ్లలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఈ పండ్లలో ఆంథో సయనిన్స్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. 100 గ్రాముల చెర్రీ పండ్లను తింటే 250 నుంచి 300 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అదేవిధంగా దానిమ్మ పండ్లను కూడా తినవచ్చు. ఈ పండ్లలో ఆంథో సయనిన్స్ ఉంటాయి. 100 గ్రాముల దానిమ్మ పండ్లను తింటే 250 నుంచి 300 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి మనల్ని రక్షించి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. స్ట్రాబెర్రీలలోనూ యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగానే ఉంటాయి. వీటిల్లో విటమిన్ సితోపాటు ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా మారి మనకు రక్షణను అందిస్తాయి. ఇలా పలు రకాల పండ్లను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు.

నినాదం మార్కెట్
NINADAM
MARKET

## పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్..

# ఈపీఎఫ్ఓ 3.0పై కీలక ప్రకటన




భారతదేశంలోని ఉద్యోగులకు పీఎఫ్ ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలను కల్పించేందుకు ఈపీఎఫ్ఓ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అయితే తాజాగా ఈపీఎఫ్ఓ గురించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈపీఎఫ్ఓ చందాదారులకు కోసం ఈ ఏడాది మే-జూన్ నాటికి కొత్త ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) మొబైల్ అప్లికేషన్, డెబిట్ కార్డ్ సౌకర్యాన్ని అందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవియా ఇటీవల విలేకరులకు తెలిపారు. ఈపీఎఫ్ఓ 3.0 కోసం ఇప్పటికే ఉన్న ఈపీఎఫ్ఓ 2.0 ఐటీ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈపీఎఫ్ఓ 3.0 యాప్ మే-జూన్ నాటికి ప్రారంభించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ యాప్ ద్వారా చందాదారులు బ్యాంకింగ్ సౌకర్యాలను పొందవచ్చని, ముఖ్యంగా విత్‌డ్రా చేసుకోవడం మరింత సులువు అవుతుందని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్బీఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు సఫలం అయిత ఇకపై చందాదారులు డెబిట్ కార్డుల ద్వారా ఏటీఎం నుంచి ఈపీఎఫ్ఓ నిధులను విత్‌డ్రా చేసుకునే సౌలభ్యం అందుబాటులోకి వస్తుంది. ఏటీఎం కార్డు అందించినంత మాత్రన చందాదారులు తమ మొత్తం కంట్రిబ్యూషన్ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు యాక్సెస్ ఉండదు. పీఎఫ్ ఖాతాలోని నగదు నిలువ ఆధారంగా ఉపసంహరణ పరిమితిని ఏర్పాటు చేస్తారు. పరిమితిలోపు ఉపసంహరణలకు గతంలో మాదిరిగానే ఈపీఎఫ్ఓ నుంచి ముందస్తు అనుమతి అవసరం ఉండదు. ముఖ్యంగా ఎలాంటి ఫారమ్స్ నింపే అవకాశం లేకుండా, అలాగే పీఎఫ్ ఆఫీస్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా పీఎఫ్ ఖాతాలోని సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చు అలాగే ఉపాధి అవకాశాల విషయానికి వస్తే ఇటీవల కాలంలో ఉపాధి అవకాశాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించిందని, 2014 నుంచి 2024 వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో 17.19 కోట్ల మందికి ఉపాధి లభించిందని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవ్య తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉపాధి గణాంకాలతో పోలిస్తే ఈ సంఖ్య ఆరు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఒక్క 2023-2024 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా సుమారు 4.6 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 మధ్య కాలంలో ఉపాధి 16 శాతం తగ్గిందని పేర్కొన్నారు. అయితే ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ ఉపాధి 2014 నుంచి 2023 మధ్య 19 శాతం పెరిగిందని స్పష్టం చేశారు.

## రిజర్వ్ బ్యాంక్ రూ.5000 నోట్లను తీసుకువస్తోందా

# ఆర్బీఐ ఏం చెప్పిందో తెలుసా..?




దేశంలో రిజర్వ్ బ్యాంక్ ఇప్పటికే 2000 రూపాయల నోట్లను రద్దు చేసింది. ప్రజల్లో ఉన్న ఈ నోట్లను వెనక్కి తీసుకుంటోంది. ఇప్పటికే 98 శాతం వరకు రద్దయిన ఈ రూ.2 వేల నోట్లు బ్యాంకులకు చేరగా, ఇప్పుడు మరో వార్త వెలుగులోకి వస్తోంది. దేశంలో5000 రూపాయల నోట్లు ప్రవేశపెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం మళ్లీ గత బాటలోనే నడవబోతోందా? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుండి 5000 రూపాయల నోటు వస్తోంది? తాజాగా సోషల్ మీడియాలో బలమైన ఊహాగానాలు మొదలయ్యాయి. ఇలాంటి వార్తలపై సెంట్రల్ బ్యాంక్ (ఆర్‌బీఐ) స్వయంగా వెల్లడించింది. భారతదేశంలో 2000 రూపాయల నోటును నిలిపివేసినప్పటి నుండి, ఈ రకమైన ఊహాగానాలు మళ్లీ మొదలయ్యాయి. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కరెన్సీ విలువ 500 రూపాయలు. అందుకే ఇండియాలో కొత్త 5000 రూపాయల నోట్లు లాంచ్ అవుతున్నాయని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దేశ ద్రవ్య విధానాన్ని నిర్ణయించే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. భారతదేశంలో ఇంతకు ముందు 5000, 10000 రూపాయల నోట్లు ఉండేవి. సోషల్ మీడియాలో 5000 రూపాయల నోట్లపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో తన విధానాన్ని స్పష్టం చేసింది. అయితే అధిక విలువ కలిగిన నోట్లు భారత్‌కు కొత్త కాదు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 5000, 10000 రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి. 1954లో 5000 రూపాయల నోటును భారత కరెన్సీలో చేర్చారు. 1978లో ప్రధాని మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని ప్రభుత్వం మొత్తం 1000, 5000, 10000 రూపాయల నోట్లను రద్దు చేయాలని నిర్ణయించింది. ఇంతకుముందు ఈ అధిక విలువైన నోట్లు భారతదేశంలో సుమారు 24 సంవత్సరాలుగా చెలామణిలో ఉన్నాయి. కొత్తగా ఆకుపచ్చరంగులో ఉండే రూ. 5000 నోటు గురించి ఆర్బీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ట్రెండింగ్‌లో ఉన్న సోషల్ మీడియా వెబ్‌సైట్లలో ప్రసారం అవుతున్న వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది. ఈ పుకార్లలో వాస్తవం లేదని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. 2000 నోట్లను మాత్రమే వెనక్కి తీసుకోవాలని ఆర్బీఐ నిర్ణయించింది. 5000 రూపాయల నోట్లపై తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ప్రస్తుతం భారతదేశంలో 500, 200, 100, 50, 20,10 రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి . ప్రస్తుతం మోడీ ప్రభుత్వం భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యతను పెంచింది. డిజిటల్ చెల్లింపుల విధానంలో లావాదేవీలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం పౌరులను ప్రోత్సహిస్తోంది. యూపీఐ సైబర్‌స్పేస్ బ్యాంకింగ్, డిజిటల్ వాలెట్లు ఇప్పుడు నోట్లను భర్తీ చేస్తున్నాయి. కరెన్సీ వార్తలపై ప్రభుత్వ వనరులను మాత్రమే విశ్వసించాలని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. సోషల్ మీడియాలో వ్యాపించే పుకార్లను చూసి కంగారు పడవద్దని తెలిపింది.

# వందేభారత్‌లో విమానం లాంటి ప్రయాణం.. గంటకు 180 కిమీ వేగం.. ఏ రూట్‌లోనంటే

వందే భారత్ రైళ్లు పగటి పూట ప్రయాణం చూసే ఉంటారు. ఇప్పుడు వందే భారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కబోతున్నాయి. అందులో భాగంగా ఓ ట్రయిల్ రన్ జరిగింది ఇటీవల. ఇందులో వందే భారత్ రైలు ఏకంగా 180 కిలో మీటర్ల స్పీడ్‌తో నడిచింది. ఇంతకీ అది ఏ రూట్.

ఏ ట్రైన్ అన్నది ఇప్పుడు తెలుసుకుందామా మరి. దేశంలో ఒకప్పుడు రైలు ప్రయాణం అంటేనే జీవితకాలం ఆలస్యం అన్న నానుడి ఉండేది. దేశ జనాభాలో అత్యధికభాగం రైలు ప్రయాణాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితిలో రైల్వే వ్యవస్థను దేశానికి నాడీవ్యవస్థగా అభివర్ణిస్తాం. అలాంటి రైల్వే వ్యవస్థ దశాబ్దాలుగా ఆధునీకరణకు నోచుకోలేకపోయింది. గత పదేళ్లలో దేశం ఆర్థికంగా వృద్ధి చెందుతూ 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించిన క్రమంలో రైల్వే రంగం కూడా పరుగులు పెడుతోంది. ఈ క్రమంలో శరవేగంగా దూసుకెళ్లే వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. వేగంతో పాటు అధునాతన సదుపాయాలు కలిగిన ఈ రైళ్లు విశేష ప్రజాదరణ పొందాయి. అయితే వందేభారత్ రైళ్లను గరిష్టంగా 8-9 గంటల నిడివితో పగటి ప్రయాణాలకు మాత్రమే ఉపయోగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అంటే ఇందులో సౌకర్యవంతంగా కూర్చునే వెసులుబాటు ఉంటుంది తప్ప పడుకుని ప్రయాణం చేసే అవకాశం లేదు. కానీ సుదూర ప్రయాణాలు చేయాలంటే రాజధాని ఎక్స్‌ప్రెస్ వంటి వేగవంతమైన స్లీపర్ సదుపాయం కల్గిన రైళ్లు మాత్రమే ఇప్పటి వరకు అందుబాటులో ఉన్నాయి. వీటిని మించిన వేగంతో ప్రయాణించగలిగే రైళ్లు ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాత్రిపూట పడుకుని ప్రయాణం చేసే సదుపాయంలో



పరుగులు తీసే వందేభారత్ స్లీపర్ రైళ్లను డిజైన్ చేసింది. ఇప్పుడు ఆ ట్రైన్ ప్రయోగాత్మక పరీక్షలు జరుపుకుంటోంది. గంటకు గరిష్టంగా 180 కి.మీ వేగంతో పరుగులు తీసేలా వీటిని రూపొందించారు.

**కోటా డివిజన్‌లో గంటకు 180 కి.మీ వేగంతో పరుగులు..**
వందేభారత్ స్లీపర్ రైళ్లను ప్రయోగాత్మక పరీక్షల కోసం రైల్వే శాఖ సిద్ధం చేసింది. టెస్ట్ రన్‌లో లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్ది, ప్రజావసరాలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో రాజస్థాన్‌లోని కోటా ప్రాంతంలో వందేభారత్ స్లీపర్ రైళ్లను పరీక్షిస్తోంది. పశ్చిమ మధ్య రైల్వే జోన్ పరిధిలో లక్నోకు చెందిన రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ ఈ పరీక్షలను జరుపుతోంది. గత నెలలో ఉత్త మధ్య రైల్వే జోన్‌లోని ఝాన్సీ డివిజన్‌లో తొలి దశలో వందేభారత్ స్లీపర్ ట్రైన్‌ను పట్టాలెక్కించారు. రెండో దశలో భాగంగా కోటా (రాజస్థాన్)లో జరిగిన ట్రయల్ రన్‌లో వందేభారత్ స్లీపర్ రైలు గరిష్ఠ వేగం 180 కి.మీ అందుకుంది. ఈ రైలు ప్రయాణంలో కనిష్టంగా గంటకు 130 కి.మీ నుంచి గరిష్టంగా గంటకు 180 కి.మీ వేగం మధ్య నడిచినట్టు అధికారులు వెల్లడించారు. ట్రయల్ రన్‌లో భాగంగా ట్రైన్‌కు సంబంధించిన అన్ని కోచ్‌లలో ప్రయాణికుల బరువుకు సమానమైన బరువులను ఉంచి పట్టాలపై పరుగులు తీయించారు. దీంతో పాటు అనేక ఇతర సాంకేతిక అంశాలను సైతం అధికారులు పరిగణలోకి తీసుకున్న తర్వాతనే ట్రయల్ రన్ విజయవంతమైందా లేదా అన్నది తేల్చుతారు. ఈ ట్రయల్ రన్‌కు సంబంధించిన వీడియోను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**




**పెద్దపల్లి,జనవరి 03(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలాల ఉపాధ్యాయులతో నిర్వహించిన కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులని కలెక్టర్ అన్నారు.పాఠశాలకు హాజరైన విద్యార్థులలో ఉన్న ఆత్మ న్యూన్యత భావాన్ని తొలగించి వారిలో విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మేలు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న శ్రమ ను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందని,బాగా పని చేసే ఉపాధ్యాయులకు సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి,జిల్లా అకాడమిక్ అధికారి పీఎం షేక్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశపు తొలి పంతులమ్మ సావిత్రిబాయి పూలే..!

**-బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని జనవరి 03 (నినాదం న్యూస్):** సింగరేణి బిసి అసోసియేషన్ పిట్ సెక్రటరీ చెరుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలకి ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే విశేషాలు మరియు సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు..మహిళా వివక్షతపై, సమాజంలోని అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన భారతదేశపు తొలి పంతులమ్మ సావిత్రీబాయి పూలే అన్నారు.వారు మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం అన్నారు. సావిత్రిబాయి పూలే చూపిన దారిలో నడవడమే మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే మార్గం అన్నారు. విద్య ద్వారా ఆర్థిక, సామాజిక ప్రగతిని సాధించవచ్చు అని, అందరూ కలిసికట్టుగా పని చేసి మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లాలన్నారు..ఈ కార్యక్రమంలో బిసి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, కోశాధికారి వూట్ల దేవాచారి , గని మేనేజర్ డీ. రమేష్ , ఇతర అధికారులు, అన్నీ యూనియన్ల పిట్ సెక్రటరీలు, బీసీ సంఘం ప్రముఖులు చెన్న సతీష్, మానాల శ్రీనివాస్, పెర్క మహేందర్, ఇక్బాల్ షరీఫ్, జనగామ రాయలింగు, అంకులు, స్వప్న,కోమల మహేష్ ,మచ్చ విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు....

## ఇందిరమ్మ మోడల్ హౌస్
# నిర్మాణం కోసం స్థల పరిశీలన



**సుల్తానాబాద్, జనవరి 03 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణం లో భాగంగా ఇందిరమ్మ మోడల్ హౌ స్ నిర్మాణం కొరకు సుల్తానాబాద్ మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్థ లాన్ని పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినపాల ప్రకాష్ రావు,ఎంపీడీవో దివ్య దర్శన రావు లు శుక్ర వారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను నెరవేర్చ దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకా రం చుట్టిందన్నారు.అందులో భాగంగానే తక్కువ ధరతో ఇల్లు ఎలా కట్టాలో ఇందిరమ్మ లబ్ధిదారు లకు తెలియజేయడానికి ఇందిరమ్మ మోడల్ హౌ స్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశామన్నారు.అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి పుర స్కరించుకొని ఆమెచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కార్యా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో
# గ్రామీణ రోడ్లకు మహర్దశ

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్, జనవరి 03 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామీణ రో డ్లకు మహర్దశ వచ్చిందనిపెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.సు ల్తానాబాద్ మండలం నారాయణ రావు పల్లి గ్రా మం నుండి సాంబయ్య పల్లి గ్రామం వరకు రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనుల ను శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేయ డం జరుగుతుందన్నారు.దాదాపు ఒక్కో గ్రా మంలో 80 శాతం మంది రైతులకు రుణ మాఫీ చే యడం జరిగిందని అన్నారు.రుణమాఫీ పొందిన బీఆర్ఎస్ లీడర్లే రుణమాఫీజరగలేదంటూ రాద్ధాం తం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజల కు నిజనిజాలు అన్నీ తెలుసునని ఆయన స్పష్టం చేశారు.సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 5 వందల చొప్పున చెల్లించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభు త్వానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సు ల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మిను పా ల ప్రకాష్ రావు,ఎంపీడీవో దివ్యదర్శన్ రావు,కాం గ్రెస్ శ్రేణులు దామోదర్ రావు,జూపల్లి తిరుమ లరావు, జానీ, సతీష్ కాంగ్రెస్ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్‌లో
# సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, జనవరి 03(నినాదం న్యూస్):** సుభాష్ నగర్ లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు.శు క్రవారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ ప్ర భుత్వ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయం తిని పురస్కరించుకొని ప్రధానో పాధ్యాయురాలు బి సునీత, ఉపాధ్యాయురాలు సంధ్య లను సుభా ష్ నగర్యూత్ సభ్యులు సర్వేష్ ఆధ్వర్యంలో ఘ నంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ యూ త్ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నా రు.

# సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

- మహాత్మ జ్యోతిబాపూలేలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు
- విద్యా వ్యాప్తికై ఆజన్మాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే
- తరతరాల చీకటిని తరిమిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే
- మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- ప్రిన్సిపాల్ ఎన్.సుధాకర్



**చౌటుప్పల్ జనవరి 3(నినాదం న్యూస్):** భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా, సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ స్థాపన కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం చారిత్రాత్మకమని,ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్ అన్నారు.శుక్రవారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల,కళాశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ ఎన్.సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ.. సామాజిక మార్పుకి, చైతన్యానికి,లింగ సమానత్వానికి విద్యనే ఆయుధమని భావించి, మహిళ వెనుకబాటుకు విద్య లేకపోవటమే కారణమని గ్రహించి విద్యా వ్యాప్తికి ఆజన్మాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతులపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. తరతరాల చీకటిని తరిమి అఖండ అక్షర జ్యోతిని వెలిగించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని విద్యార్థులకు తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్, ఏటీపీ అనురాగిణి, పాఠశాల,కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ

- పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,జనవరి 3(నినాదం న్యూస్):** రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని,పిల్లలకు స్నాక్స్ కూడా అందివ్వాలని,విద్యార్థులకు ప్రతిరోజు నిర్దేశించిన కార్యచరణ ప్రకారం సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహించాలని, ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టుపై ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పి.ఎం.షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జాతి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

- పీడత ప్రజల విముక్తి కోసం పోరాడిన తొలి మహిళ
- ఘనంగా సావిత్రిబాయి ఉపాధ్యాయుల మహిళ జయంతి




**పెద్దపల్లి,జనవరి 03(నినాదం న్యూస్):** ఆధునిక భారతదేశంలో మహిళలు సర్వశక్తి సంపన్నులుగా ఎదుగుదలలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తి దాయకమని జాతీయ బీ.సీ.సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో ఇండియన్ మిషన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన 194వ సావిత్రి బాయ్ పూలే మహిళా ఉపాధ్యాయ జయంతి వేడుకలకు వార్డు కౌన్సిలర్ తాడూరి పుష్పకళా శ్రీమాన్ అధ్యక్షత వహించారు.23 వ వార్డు ప్రజల పక్షాన పాఠశాల మహిళా ఉపాధ్యాయులైన గోవిందుల భాగ్యలక్ష్మి,పోగల అనుష ,గుండ సువర్ణ,పార్వతి జ్యోతి,సిపెల్లి సప్న,మహిళ ఉపాధ్యాయులను పెద్దపెల్లి వార్డు కౌన్సిలర్లు ఆయన తాడూరి పుష్ప కల,భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, పట్టణంలోని గత అర్ధ శతాబ్దం కాలములో భారతదేశంలో మహిళలు అనేక రంగాలలో ముందుండి దేశానికి చోదక శక్తిగా నిలిచారని,సామాజిక రాజకీయ ఆర్థిక వ్యాపార వాణిజ్య రంగాలలో మహిళల భాగస్వామ్యం తో దేశం రూపురేఖలు మారిపోయాయని అన్నారు.సావిత్రిబాయి పూలే మహిళలు విద్యను అభ్యసించడం ద్వారానే సమాజంలో సాంఘిక దురాచారాలను రూపుమాపగలగాలని అన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే అమలు చేసిన విద్యావ్యక్తి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించిందని, స్త్రీల హక్కుల పోరాటంలో సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర మరువలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పుష్పకళా శ్రీమాన్,భూత గడ్డ సంపత్, తూముల సుభాష్ రావు,పాఠశాల కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జయరాజ్, కందుకూరి సత్యనారాయణ, తాడూరు వివేక్,తాడూరి విశాల్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మతనాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే

- దేశానికి వెలుగులు అందించిన మహనీయురాలు
- చరిత్ర తెలుసుకుంటేనే గొప్ప వాళ్లుగా కీర్తించబడుతరు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని టౌన్ జనవరి 03 (నినాదం న్యూస్) :** తల్లి అనే అమ్మతనాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సావిత్రీబాయి పూలే చరిత్ర పుస్తకాలను పంపిణీ చేసి, మహిళా అధ్యాపకులకును సన్మానించారు..ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి అనే గొప్ప అవకాశాన్ని ఏ ఆడబిడ్డ వదులుకోదని, అలాంటి మాతృత్వాన్ని సైతం లెక్క చేయకుండా దేశంలోని పేద పిల్లలంతా తన పిల్లలుగా బావించి చదువులు నేర్పించిన గొప్ప మహిళ అని ఆయన కొనియాడారు. పూలే అడుగుజాడల్లో నడిచి ఆయన ద్వారా అక్షరజ్ఞానం పొందిన సావిత్రీబాయి పూలే దేశానికే వెలుగులు అందించారని ఆయన గుర్తు చేశారు. అనేక అవమానాలు ఎదుర్కొంటూ ప్రతి మహిళకు అక్షరాలు నేర్పించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆయన తెలిపారు. తాను సావిత్రీబాయి పూలే స్వగ్రామమైన పూనేకు వెళ్లానని, అక్కడ కొంతమంది వారి చరిత్రను వివరించారని ఆయన తెలిపారు. ఆనాడు అగ్రవర్ణాల్లోని మహిళలకు అక్షరాలు నేర్పించిన ఘనత సావిత్రీబాయి పూలే అని, ఆచారాలు, కట్టుబాట్లను రూపుమాపిన ఘనత కూడా ఆమెదేనని ఆయన తెలిపారు. ఈనాడు అంబేద్కర్, పూలే లాంటి గొప్ప మహనీయులు మన కోసం, మన భవిష్యత్ తరాల కోసం ఎన్నో చేశారని, కానీ అన్ని అనుభవిస్తూనే అంబేద్కర్ ఏం చేశాడని అనే వాళ్లు ఉన్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రతి విద్యార్థి సావిత్రీ బాయి పూలే గురించి తెలుసుకోవాలని, చరిత్ర చదువాలని ఆయన ఆకాంక్షించారు.మహనీయుల చరిత్ర, వారి ఆశయాలను తెలుసుకుని భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత నేటి తరం విద్యార్థులపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం



**పెద్దపల్లి రూరల్, జనవరి 3(నినాదం న్యూస్):** అభివృద్ధి,సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.శు క్రవారం పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి నుండి గోపయ్యపల్లి వరకు రూ.1కోటి తో నిర్మించనున్న బీ.టీ.రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే విజయరమణ రావు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్లు విస్తరణ చేస్తున్నామని అన్నారు.అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజా రవాణా మరింత మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు.రానున్న సంక్రాంతికి రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు రైతు భరోసా చెల్లిస్తామని తెలిపారు.రానున్న 4 ఏళ్ళ కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ గిరీష్ బాబు,డి.ఈ.ఈ. శంకరయ్య,మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు,విండో చైర్మన్లు చింతపండు సంపత్,మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, నాయకులు ఎడెల్లి శంకర్,నూగిల్ల మల్లయ్య,గోపు శ్రీనివాస్,మండల సత్యనారాయణ రెడ్డి,కళబోయిన మహేందర్,యాంజాని మహేందర్, చొక్కయ్య పాల్గొన్నారు.

## నేడు జిల్లాస్థాయి
## సాంఘికశాస్త్రం ప్రతిభ పరీక్ష

**-సాంఘికశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు రమేష్**



**పెద్దపల్లి, జనవరి 03 (నినాదం న్యూస్):** రాష్ట్ర విద్యాపరిశోధన మండలి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్,జిల్లా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల వేదిక సంయుక్త నిర్వహణలో జనవరి 4న పదవ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి సాంఘికశాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షనిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘికశాస్త్ర ఫోరం అధ్యక్షుడు మార రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రాజనర్సు తెలిపారు.2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివే ప్రభుత్వ,జిల్లా పరిషత్ పాఠశాలలు,ప్రభుత్వ యాజమాన్యంలోని అన్ని రకాల పాఠశాల విద్యార్థులు, గురుకులాలు, కేజీబీవీ,మోడల్ స్కూల్ పాఠశాల లలో చదివే విద్యార్థులందరూ పరీక్షకు హాజరుకావాలని కోరారు. జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రతిభా పాటవ పరీక్షకు మూడు కేటగిరీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలకు విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జనవరి 21న జరిగే ప్రతిభ పాటవ పరీక్షకు పంపిస్తామని అన్నారు.జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం కేటగిరీ, ఇంగ్లీష్ మీడియం కేటగిరీ,అన్ని రకాల రెసిడెన్సియల్ ఇంగ్లీష్ మీడియం కేటగిరీల్లో ముగ్గురు విద్యార్థుల చొప్పున రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు వివరించారు.

## యువత సావిత్రిబాయి పూలే
## ఆశయాలను కొనసాగించాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**



**సుల్తానాబాద్, జనవరి 03 (నినాదం న్యూస్):** యువత సావిత్రిబాయి పూలే ఆశయాలను కొన సాగించాల ని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల ల క్ష్మి రాజమల్లు పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాల యంలోసావిత్రిబాయి పూలే జయంతి సందర్భం గా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స మాజంలోనిఅన్నివర్గాలమహిళల విద్యను అభ్య సించాలని అహర్నిశలుకృషి చేశారనికొనియాడా రు. భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు , సామాజిక వేత్త సావిత్రిబాయి పూలే నేటి మహిళా లోకానికి ఆదర్శనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ కార్యాలయ సిబ్బంది, పలువురు పాల్గొ న్నారు.

## ఘనంగా జ్ఞాన జ్యోతి
## సావిత్రిబాయి పూలే జయంతి



**మంథని టౌన్ జనవరి 03 (నినాదం న్యూస్) :** మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం అనునిత్యం ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. మనకున్నది ఒకే ఒక శత్రువు ఆ శత్రువు అజ్ఞానం అని విద్యావంతులమై ఆ శత్రువుని తుది ముట్టించడమే మన లక్ష్యమని సావిత్రిబాయి పూలే చేసిన వాక్యాలు విద్యకు ఆమె ఇచ్చిన ప్రాధాన్యతను తెలుపుతున్నాయన్నారు. సమాజంలో అన్ని వర్గాల మహిళల విద్య కొరకు అహర్నిశలు కృషిచేసిన మహనీయురాలని భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సామాజికవేత్త సావిత్రిబాయి పూలే నేటి మహిళా లోకానికి ఆదర్శనీయురాలని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే రవి, చొప్పకట్ల హనుమంతరావు, కుర్ర లింగయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నినాదం

శనివారం | తెలంగాణ
4. 1. 2025
www.ninadam.co.in

## దశాబ్దాల సమస్యకు త్వరలో

# శాశ్వత పరిష్కారం

- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, జనవరి 3(నినాదం న్యూస్):** దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్దితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు. రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రిగారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్‌డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్‌లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్‌తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్‌లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్‌లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు.

గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు.

రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా సావిత్రి బాయి పూలే జయంతి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన జి. నీరజ, వి. జ్యోతి, జె. మమత, టి. రాధిక, కే. భాగ్యలక్ష్మి, కె. జయశ్రీ, సిహెచ్. రాణి, ఎల్. పద్మ, వి. రమా దేవి, పర్వతాల రమాదేవి, సిహెచ్. మాధురి దేవి, ఏ. మధురిమ, కే. సునీత, జి. లక్ష్మి, పద్మావతి, రిజ్వానా కౌసర్ బేగం, ఏం. సమ్మక్క, బి. సుమలతాదేవిలను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనా రాయ ణ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుల్లపల్లి సాంబయ్య, జి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివా సులు, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, మేనక, వెంకటే శ్వర్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యు లు జిల్లాలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాక్షరతతోనే మహిళా సాధికారత

### సావిత్రీబాయి పూలే పోరాటం స్ఫూర్తిదాయకం - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్):** సాక్షరతతోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆ మహనీయురాలుకు ఘనంగా నివాళలర్పిస్తూ ఈ మేరకు పత్రికా ప్రకటన జారీ చేశారు. చదువు వల్లనే మహిళల సాధికరత సాధ్యపడుతుందని సావిత్రీబాయి పూలే బలంగా విశ్వసించారని, అందుకే ఆమె మహిళలకు విద్యనందించేందుకు నిరంతరం పాటుపడ్డార ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రపుటల్లో నిలిచిపోయిన సావిత్రీబాయి పూలే తనకున్న శక్తిసామర్థ్యాలతో సమాజంలో చారిత్రాత్మకమైన మార్పులకు పునాది వేశారని ఆయన కొనియాడారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించడమే కాకుండా అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని, లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. మహిళల సాధికారతకు పెద్దపీట వేయటంతో పాటు, మహిళలను అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించే నైపుణ్యాల వృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగాలకు గుర్తింపుగా ఏటా సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మహిళా ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు అందజేశారు.

## ఫుల్ స్టంటింగ్‌తో వస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్



టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు. కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## మా నాన్న వల్ల నరకం చూశా: ఖుష్బూ



తన తండ్రి లైంగికంగా వేధించాడని ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు నటి జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. తాజాగా ఇదే విషయంపై మరోసారి ఘాటుగా స్పందించారు. తండ్రి వల్ల తన కుటుంబంలో ఎన్నో సమస్యలు చూసిందని అన్నారు. "చిన్నతనంలోనే నేను లైంగిక దాడిని ఎదుర్కొన్నా. నా తండ్రే నాపై ఈ దారుణానికి పాల్పడ్డాడు. నా తల్లి, సోదరులను చిత్రహింసలు పెట్టేవాడు. బెల్టు, చెప్పులు, కర్ర.. ఇలా చేతికి ఏది దొరికితే దానితో కొట్టేవాడు. అమ్మను మరీ దారుణంగా హింసించేవాడు. ఆమె తలను గోడకు కొట్టేవాడు. చిన్నతనంలోనే నేను ఇలాంటి దారుణమైన వేధింపులు చూశా. నాపై జరుగుతున్న దాడి గురించి బయటకు చెబితే వాళ్లను ఇంకెంత నరకయాతనకు గురి చేస్తాడోనని భయపడేదాన్ని.. అందుకే మొదట్లో ఏమీ మాట్లాడలేక ఎన్నో దారుణాలు భరించా. చెన్నైకు వచ్చి నా కాళ్లపై నేను నిలబడిన తర్వాత నాలో ఆత్మస్థైర్యం పెరిగింది.

## నాన్న అలా అంటాడనుకోలేదు

కీర్తి సురేష్



హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయంలో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీ జాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం.

నినాదం సినిమా

### 12 ఏళ్లకు థియేటర్లలోకి

## విశాల్ సినిమా



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్ కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగల్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్ధం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

## మగాళ్లు శృంగారం చేయకండి


### చిన్మయి శ్రీపాద



చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంత మందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్ని కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలిటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్‌కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్‌మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హోమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. "మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు.

## డిఫరెంట్ అవతారాల్లో రాంచరణ్ : డైరెక్టర్ శంకర్





గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తు న్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్న ఈ మూవీ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో దూసుకె ళ్తోంది. కాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఇది అంటున్నారు.. కాదు.. రామ నవమి అని అన్నాడు శంకర్. అందరూ సంక్రాంతి ముందుందని అనుకుంటున్నారు. కానీ అది రామ్ నవమి కాబోతోందంటూ సినిమా ఎలా ఉండబో తుందో శంకర్ హింట్ ఇచ్చేశాడు. ఈవెంట్‌లో శంకర్ మాట్లాడుతూ.. సినిమాలో రాంచరణ్ అద్భుతంగా నటించాడు. సినిమాలో మీరు స్టార్‌ను కాదు.. పాత్రను మాత్రమే చూస్తారు. రాంచరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ కోసమే జనాలు థియేటర్లకు వస్తారని భావిస్తున్నాను. చరణ్ ప్రతీ ఫ్రేమ్‌లోనూ అద్భుతంగా కనిపిస్తున్నాడు. రాంచరణ్ డిఫరెంట్ అవతారాల్లో కనిపించనున్నాడు. గేమ్‌ఛేంజర్‌లో ఐఎఎస్ పాత్ర కోసం గడ్డం లేని చిన్న హెయిర్ స్టైల్‌ని కోరుకున్నా ము. నేను అడిగిన ప్రతీ విషయాన్ని చేయడానికి చరణ్ ఒప్పుకున్నాడు. సినిమా అంతా ఆంధ్రా సంస్కృతి ఉండేలా చూసుకున్నాం. ఆంధ్రా సంస్కృతిని తెరపైకి తీసుకురావడంలో ఆర్ట్ డైరెక్షన్ టీమ్ అద్భుతంగా పని చేసింది. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ ట్రైలర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741